"బాణం" మార్క్ కర్పూరం బిళ్లలు
పరియు
"రెయిన్ బో" "RAINBOW" అతి సువాసన గల అగరు బత్తీలు
ఎల్లప్పుడు వాడండి.
Manufactured by :
ANUPAMA INDUSTRIES
12-14 Kaz Sayed St., Bombay—9.

ఆంధ్రపత్రిక

Regd. No. H. 584 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 75

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone. 2347
Grams: Texmotor


ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్. పార్క్ రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 14-6-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు 10 పైసలు

బొంబాయిశివార్లలో రెండుప్రయాణీకుల రైళ్ల ఢీ: 57 మంది మృతి

166 మందికి గాయాలు: హతులలో ఎక్కువమంది స్త్రీలు, విద్యార్థులు

విక్టోరియా టెర్మినస్ స్థానాలకు వెళ్లేబండ్లు లైన్లుమారుతుండగ మాతుంగా స్టేషన్ వద్ద జరిగిన ఘోరం

బొంబాయి, జూన్ 13 :

ఉత్తర బొంబాయిలోని మాతుంగస్టేషన్ సమీపంలో ఎదురు బొదురుగా వస్తున్న రెండురైళ్ల నేటిఉదయం ఢీకొనడంతో 57 మంది అక్కడికక్కడే ప్రాణాలను కోల్పోయారు. మరి 166 మంది గాయపడ్డారు.

వీరిలో 106 మంది పరిస్థితి ప్రమాదకరంగా వున్నది 60 మందికి ప్రాథమిక చికిత్స చేసి యిళ్ళకు పంపించివేశారు స్త్రీల బోగీలోనే ఎక్కువగా జరిగినష్టం సంభవించింది.

మధ్యరైల్వేమండలానికివెడిన ఈరైళ్ళలో ఒకటి దక్షిణంగా విక్టోరియా టర్మినస్ స్టేషన్‌వైపు వెడుతున్నది. మరొకటి ఉత్తరంగా 24 మైళ్ళ దూరంలోవున్న థాణావేపు నడుస్తోంది.

థాణా వెడుతున్న రైలు, అంతవరకు ప్రయాణం చేస్తున్న మార్గాన్ని విడచి, మరొక మార్గంలో ప్రవేశిస్తున్న సమయంలో రెండు రైళ్ళు ఢీకొన్నాయి.

రెండు రైళ్ళ మొదటి బోగీలు, వాటిలోని డ్రైవర్ క్యాబిన్‌లతోసహా నామరూపాలు లేకుండా ధ్వంసమైనాయి. అయితే రెండు రైళ్ళ డ్రైవర్లకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. రైళ్ళు ఢీకొన్నప్పుడు వారు రైలు మార్గానికి అవతలివైపుకు (సురక్షితమైన వైపుకు) పడిపోయారు.

రెండు రైళ్ళలోని మొదటి పెట్టెలు స్త్రీలకోసం కేటాయించబడ్డాయి. ఆ పెట్టెలు రెండూ కూడా గుర్తుపట్టడానికి వీలులేనంతగా దెబ్బతిన్నాయి.

మొదటి బోగీలకు ఆనుకొనివున్న బోగీలు పట్టాలు తప్పాయి. థాణారైలు వెనుక బోగీలు దెబ్బతిన్న మొదటి బోగీలనుంచి వేరు పడిపోయాయి.

ప్రమాదం జరిగిన ప్రదేశమంతటా ప్రయాణీకుల దేహాలు ముక్కలు ముక్కలై చెల్లాచెదురుగా పడిపోయి భీభత్సంగా వున్నది.

అగ్నిమాపకదళంవారు, హోమ్‌గార్డులు హుటాహుటినవచ్చి ప్రమాదంలో బాగా దెబ్బతిన్న థాణారైలు మొదటిపెట్టె శిథిలాలలోనుండి సజీవులైవున్న కొద్దిమందిని బయటకు తీశారు.

ఎ. ఎస్. ఎస్. లక్ష్మిని సిబ్బంది, మాతుంగ స్టేషన్ సమీపంలోవున్న సెంట్రల్‌రైల్వే వర్క్‌షాప్ కార్మికులు ప్రమాదప్రాంతానికి వచ్చి మరణించినవారిని, గాయపడినవారిని ఘటనలకు చేర్చడంలో సాయపడ్డారు.

సెంట్రల్‌రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్ విలేకరులతో మాట్లాడుతూ, రైల్వే భద్రతావిభాగం అదనపు కమిషనర్ శ్రీ పి. బి. అయ్యాదారా నేడో రేపో ప్రమాదం కారణం గురించి దర్యాప్తు జరుపుతారని చెప్పారు.

ప్రమాదం జరగడానికి రెండు కారణాలు కన్పిస్తున్నాయని ఆయన అన్నారు. మొదటగా విద్యుచ్ఛక్తి సంబంధమైన, లేదా యంత్ర సంబంధమైన లోపం ఏర్పడి వుండాలని ఆయన తెలిపారు. లేక మనిషి పొరబాటువల్ల జరిగివుండవచ్చునని ఆయన పేర్కొన్నారు.

రైల్వేలో భద్రతకోసం షిల్డును ప్రవేశపెట్టిన మొదటి సంవత్సరంలోనే సెంట్రల్ రైల్వే గత ఏడాది ఆ షిల్డును గెలుచుకొన్నదని, ఈ ఏడు ఈ సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు.

థాణావెడుతున్న రైలు మాతుంగా స్టేషన్‌మదాటి, లోకల్ లైనులో వెడుతోందని, విక్టోరియా టర్మినస్‌కు వస్తున్న రైలు లోకల్‌లైనునుంచి మెయిన్‌లైనుకు వస్తున్నదని, ఈ సమయంలోనే రెండు రైళ్ళు ఢీకొన్నాయని ఆయన వివరించారు.

ఈ సంఘటన నేటి ఉదయం ఏడు గంటలక. జరిగింది.

థాణారైలు మొదటిబోగీ శిథిలాలక్రింద చిక్కుకొనిపోయిన ప్రయాణీకులను బయటకు తీయడంకోసం అగ్నిమాపకదళంవారు ఆక్సీ—అసిటిలిన్ సాధనాలను తెప్పించారు.

నేటి ఉదయం 9 గంటలకు బయటకు తీసిన మృతదేహాలలో 13 మంది దేహాలు, ముక్కలు ముక్కలైపోయి వున్నాయని పోలీసులు చెప్పారు.

మహారాష్ట్ర ఆంతరంగికశాఖామంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్, బొంబాయి మేయర్ శ్రీ పటాస్కర్, సెంట్రల్‌రైల్వే ఉన్నతాధికారులు వెంటనే ప్రమాదప్రాంతానికి వెళ్ళారు.

ఈ ప్రమాదం జరిగినందుకు తనకెంతో విచారంగా వుందని శ్రీ దేశాయ్ అన్నారు.

దక్షిణంవేపు వెడుతున్న రైలు మొదటి పెట్టె థాణారైలు మొదటిపెట్టెలోనికి, చొచ్చుకొని పోయినదని, ఆ పెట్టెలోని స్త్రీల బోగీలో సీట్లు, మొదలైనవి ఎగిరిపోయాయని ప్రత్యక్షదర్శి ఒకరు చెబుతున్నారు.

రెండురైళ్ళ మొదటి పెట్టెలలో అంతా స్త్రీలే వున్నారు. వీరిలో చాలామంది ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఫుట్‌బోర్డులమీద ప్రయాణం చేస్తున్నవారు, చాలమంది బడిపిల్లలు కూడా ప్రమాదంలో మరణించారు.

ముక్కలు ముక్కలయిన కాళ్ళు, చేతులు, గొడుగులు, పాదరక్షలు, వగిలిపోయిన గాజులు, పిరెలు, బుట్టలు, కూరగాయలు, పుస్తకాలు, టిఫిన్‌బాక్సులు, బడిపిల్లలు ఉపయోగించే ఇతర వస్తువులతో ప్రమాదప్రాంతంయావదరు విదారకంగా కన్పిస్తోంది.

మరో రెండు గంటల తర్వాత కడుక ఈ ప్రమాదం జరిగినప్పట్లయితే ఇంకా ఎక్కువ మంది మరణించి వుండేవారని అంటున్నారు. ఎందువల్లనంటే 9 గంటల ప్రాంతంలో రైళ్ళనిండా కార్మికులు, ఉద్యోగులు ప్రిక్కిరిసి పోయి వుంటారు.

మృతులకుటుంబాలకు పరిహారం

ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలవట్ల సానుభూతి సూచనగా ఒక్కొక్క కుటుంబానికి 500 రూపాయలను, గాయపడినవారికి ఒక్కొక్కరికి 300 రూపాయలను పరిహారంగా చెల్లించగలమని సెంట్రల్ రైల్వే ప్రకటించింది.

బంధువుల పడిగాపులు

నేటి ఉదయం రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తమ బంధువుల మృతదేహాలను తీసుకొని వెళ్లడంకోసం విచారగ్రస్తులైన అనేకమంది స్త్రీ, పురుషులు సియోన్ ఆసుపత్రిలోని శవ పరీక్ష కేంద్రం ముందు బారులుతీరి నిలబడివున్నారు.

బొంబాయి కలెక్టర్ శ్రీ హెచ్. జె. చినాయ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం 52 మంది మృతదేహాలు శవపరీక్ష కేంద్రంలోఉన్నాయన్నారు.

గాయపడి సీయోన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారు, దుర్ఘటనకు సంబంధించి తమ అనుభవాన్ని వెనువెంటనుకొనలేక పోతున్నారు. ప్రమాదం ప్రభావం వల్ల పెక్కుమంది స్పృహను కోల్పోయారు.

థానాకు వెడుతున్న ఒక రైలులో తాను ప్రయాణం చేస్తూండిన విషయమే తనకు గుర్తు ఉన్నదనీ, ఆ తర్వాత తెలిసినది తాను ఆసుపత్రిలో ఉన్న విషయమనీ కార్టీ అనే ఫ్యాక్టరీ కార్మికుడు చెప్పాడు. కాలుకు, చెయికి కలిగిన గాయాలకు అతడు చికిత్స పొందుతున్నాడు.

థానాకు పోతున్న తాను రెండవ బోగీ దగ్గర ఒక నిలబడి ఉన్నానని, ఇంతలో ఆకస్మాత్తుగా తాను పెట్టె పైన విసిరివేయబడటం తనకు గుర్తు ఉన్నదని, మీరుతి అనే మరొక కార్మికుడు చెప్పాడు.

లోడలో గాయం తగిలిన ఎడ్వర్డ్ డెస్సా అనే 36 సంవత్సరాల ఫ్యాక్టరీ కార్మికుడు, మెలిక వేసుకొని పోయిన కంపార్ట్‌మెంట్ నుంచి పాకి బయటికి రావలసి వచ్చిందని చెప్పాడు.

మూడవ కంపార్టుమెంటులో ఉన్న శ్రీటి. గోవిందరాజులు అనే ఫీల్డ్ యింజనీర్ స్పృహ కోల్పోయాడు.

ఇందిరాగాంధీ సానుభూతి

న్యూఢిల్లీ, జూన్ 13 : బొంబాయి శివార్లలో రెండు రైళ్లు ఢీకొని పెక్కుమంది మరణించారన్న వార్త తమకు దిగ్భ్రాంతిని కలిగించిందనీ, బొంబాయి ప్రజలకు తమ గాఢ సంతాపాన్ని తెలుపుతున్నామనీ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక సానుభూతి సందేశంలో తెలియజేశారు.

రైల్వే శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు కూడా ప్రధాని ఒక సందేశం పంపించారు.

ఉపరాష్ట్రపతి సందేశం

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిన సందేశంలో యిలా అన్నారు : "మాతుంగా రైల్వే స్టేషన్ వద్ద జరిగిన దారుణ విషాద సంఘటన నన్ను దిగ్భ్రాంతుడ్ని చేసింది. విపరీతంగా జరిగిన ప్రాణనష్టం, ముఖ్యంగా మహిళల, విద్యార్థుల మృతి, బాధను మీ ఎత్తరం చేస్తున్నది."

మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి తమ హృదయపూర్వక సానుభూతిని తెలుపవలసిందిగా ఉపరాష్ట్రపతి తమ సందేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 13 : బొంబాయిలోని మాతుంగవద్ద నేటి ఉదయం సంభవించిన రైలుప్రమాదంవల్ల రాష్ట్రపతి రాధాకృష్ణన్ తన విచారాన్ని వ్యక్తం చేశారు.

మహారాష్ట్ర గవర్నర్‌కు రాష్ట్రపతి ఒక సందేశాన్ని పంపిస్తూ, మృతుల కుటుంబానికు, గాయపడినవారి కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేయవలసిందిగా కోరారు.

రక్షణ మంత్రి సానుభూతి

బొంబాయి, జూన్ 13 రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేటి ఉదయం ప్రమాద ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, "ఇది చాలా పెద్ద ప్రమాదం" అన్నారు.

రైలుబోగీల శిథిలాలలో చిక్కుకొని పోయినవారిని రక్షించడంకోసం ప్రజలు ఆ రైళ్ళలో ప్రయాణం చేస్తున్న ప్రయాణీకుల ప్రశంసనీయమైన పనిని చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ విషాద సంఘటనకు గురిఅయినవారికి ఆయన తన సానుభూతిని తెలిపారు.

శ్రీ పాటిల్ సానుభూతి

న్యూఢిల్లీ, జూన్ 13 : రైల్వేశాఖామంత్రి శ్రీ పాటిల్ సెంట్రల్‌రైల్వే జనరల్ మేనేజర్‌కు ఒక సందేశాన్ని పంపిస్తూ, ప్రమాదంలో గాయపడినవారి, మరణించినవారి కుటుంబాలకు తన వ్యక్తిగత సానుభూతిని తెలియజేయవలసిందిగా కోరారు.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశంలో పాల్గొనడానికి నేటి ఉదయమే బొంబాయినుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ పాటిల్ మరల యిప్పుడు బొంబాయి తిరిగి వెడుతున్నారు.

నేటిరైలుప్రమాదంలో మరణించినవారివట్ల మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. కార్యవర్గం సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, రక్షణమంత్రి శ్రీ చవాన్, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వాయుకాపు పాటిల్ ప్రభృతులు హాజరైనారు.

రాష్ట్రంలో రాగి, సీసం శుద్ధి కర్మాగారాలు

అవకాశాలు హెచ్చాయని చెన్నారెడ్డి

వెల్లడి: అగ్నిగుండాలవద్ద పరిశోధనఫలితం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 13 :

కడపజిల్లాలోని అగ్నిగుండాలవద్ద రాగి, సీసం గనులు కిను గొనే యత్నం విజయవంతం కావడంతో రాష్ట్రంలో రాగి, సీసం, తుత్తునాగం శుద్ధికర్మాగారాలు ఏర్పాటుకాగల అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఆర్థిక, పరిశ్రమల మంత్రి డా॥ ఎం చెన్నారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

రాగి, సీసం గనుల కోసం ఇంతవరకూ అగ్నిగుండాలవద్ద జరిగిన పరిశోధన ఫలితంగా దేశంలోని పెద్ద గనులలో ఒకటిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచవచ్చునని స్పష్టంగా వెల్లడి అయిందని పరిశ్రమలమంత్రి "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి చెప్పారు. "అయినప్పటికీ ఇంకా మరికొంత పరిశోధన జరుగవలసి ఉన్నది." అని కూడా ఆయన తెల్పారు.

ఖమ్మంజిల్లాలోని కొన్ని గ్రామాల్లో రాగి, సీసం గనులు కనుగొనేందుకుకూడా భారత భూగర్భ పరిశోధనాశాఖవారు ప్రయత్నిస్తున్నట్లు డా. చెన్నారెడ్డి తెలియజేశారు.

అగ్నిగుండాలకు వెళ్లి వచ్చిన కేంద్ర ప్రభుత్వ గనులమంత్రి శ్రీ ఎస్. కె. డే అక్కడ జరుగుతున్న పనిని చూచి చాలా మెచ్చుకున్నారనీ, అక్కడ రాగి, సీసం గనులు కనుగొనేందుకు జరుగుతున్న పరిశోధన పూర్తి చేయించేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి నన్ను చెప్పగలమని ఆయన హామీ ఇచ్చారనీ డా. చెన్నారెడ్డి చెల్లడించారు.

ప్రస్తుతం 20 డ్రిల్లింగు యంత్రాలు అగ్ని గుండాలవద్ద పనిచేస్తున్నాయనీ, ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగాఉన్నాయనీ ఆయన చెప్పారు. నిపుణులు చాలా ఉత్తమమైనదిగా భావిస్తున్న ఈ ప్రాజెక్టు సాలునరి 10 వేల టన్నుల రాగి ఉత్పత్తి చేయగలదని కూడా తెల్పారు.

జపాన్ నిపుణులబృందం ఒకటి ప్రస్తుతం ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నది. అమెరికన్‌నిపుణుల బృందం కూడా ప్రాజెక్టు నివేదిక తయారు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది.

రాగి,సీసంప్రాజెక్టులను అమెరికా ప్రభుత్వ సహకారంతో చేపట్టేందుకు గల అవకాశాలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రాజెక్టు ఖర్చులో 51 శాతం అమెరికా భరిస్తుంది.

తుత్తునాగం శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసే విషయం ప్రస్తావించి, విశాఖపట్టణం వద్ద రు.12 కోట్ల ఖర్చుతో ఒక కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ఇదివరకే ప్రకటించిందనీ, ఈ కర్మాగారానికి 600 ఎకరాల భూమి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందనీ డా. చెన్నారెడ్డి తెలియజేశారు.

11—6—66 నాడు హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ మొరార్జీదేశాయి, ఇతర సభ్యులు కలుసుకున్నారు

ఇండొనీసియా రాయబారి రాజీనామా

కొలంబో, జూన్ 13: సింహళంలో ఇండొనీసియా రాయబారి శ్రీ మహమ్మద్ చనాఫియా తమ పదవికి రాజీనామా యిచ్చారు.

"మోటారుశకటాల ధరలు తగ్గించే యత్నం చేయాలి"

ఉత్పత్తిదారులకు సంజీవయ్య విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 13 :

మోటారు శకటాల నాణ్యతను పెంపొందించి, వాటి ధరలను అన్నివిధాలా తగ్గించే యత్నం చేయమని, మోటారు శకటాల ఉత్పత్తి పరిశ్రమదారులను ఉద్దేశించి కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సంజీవయ్య నేడు విజ్ఞప్తిచేశారు.

మన దేశంలో ప్రపంచంలో అన్నింటికన్న యెక్కువైన ధరలు మోటారు శకటాలే వున్నవేమానని కేంద్ర మంత్రి అన్నారు.

భారత మోటారు శకటాల పరిశ్రమల సంఘం యొక్క అరవ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య ఇంకా ఇలా అన్నారు:

"ఇప్పుడు అత్యధిక ధరలలో అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ పోటీ చేయగలగడం అసంభవం."

"విదేశాలను విడిపరికరాలు, శకటాలు కూడా సౌకర్యమైనన్ని సంపాలన్న ప్రతిపాదన కేదైనా అర్థం వుండాలంటే, ధరలను తగ్గించేటందుకు విధిగా ప్రయత్నించాలి. అయితే కొన్నికంట్రోళ్ళను తక్షణం తొలగించాలని పరిశ్రమలవారు కోరిన కోరికను ఆయన అంగీకరించలేదు.

ప్రభుత్వ విధానం క్రమేపీ కంట్రోళ్లను తొలగించడమే అయినా ఒక్కసారిగా వీటిని ఎత్తివేయడం సాధ్యంకాదని మంత్రి వివరించారు.

పోతే ధరల ఆధిక్యత సంబంధించి ప్రభుత్వం టారిఫ్ సంఘాన్ని దర్యాప్తు చేయమన్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు. టారిఫ్ కమిషన్, శకటాల ఉత్పత్తి వ్యయం వాటి అమ్మకానికి వుంచదగు ధరలు, యితరత్రా వాటిపై ఉత్పత్తిదారుకు వర్తిలివేయదగు లాభ పరిమితి మున్నగు విషయాలను పరిశీలిస్తారు.

చౌకధర కారువిషయం దేశంలోగల యితర అవసర అంశాలదృష్ట్యా, వనరులదృష్ట్యా పరిశీలింపవల్సి వుంటుందని, మంత్రి అన్నారు.

"దేశీయమైన ముడిసరకులతోనూ,దేశీయ పరికరాలతోను నూటికి నూరుపాళ్ళు స్వయం సమృద్ధవంతం కావడమే మన లక్ష్యం కావాలి"

"ముఖ్యమైన కొన్ని ముడి పదార్థాల దిగుమతికి సరిపడ పనులు బాటుగా జరిగేలా చూడటమే యిటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వుద్దేశమని మంత్రి వివరించారు. మార్కెటులో పుంచబడిన ఉత్పత్తులు కొన్ని ఆమోద యోగ్యమైన నాణ్యతు, స్థాయికి తగినవిగా వుండేటందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవున్నదని ఆయన వెల్లడి చేశారు.

ప్రయాణీకుల బళ్లల్లోను, వాణిజ్య శకటాలకు

(మిగతా 2 వ పేజీలో)

సింహళంలో సైన్యం అప్రమత్తత

కొలంబో, జూన్ 13 : ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండవలసిందిగా సింహళ ప్రభుత్వం నేడు సాయుధదళాలకు, పోలీసు దళాలకు హెచ్చరిక చేసింది.

సాయుధ దళాల సిబ్బంది సెలవులను రద్దుచేశారు. ఈ చర్యకు అధికారయుతంగా ఎలాంటి వివరణ లభించలేదు. తేయాకు తోటల కార్మికుల సమ్మె ఫలితంగా విపత్కర పరిస్థితి ఏర్పడితే ఎదుర్కొనడానికి ముందు జాగ్రత్తకోసం గాను ప్రభుత్వం యిలా చేసినదని స్థానిక పత్రికలు పేర్కొన్నాయి.

ప్రత్యేక జీవన భత్యంక్రింద నెలకు 7.50 రూపాయలను పంజారు చేయాలని తేయాకు, కాఫీతోటల కార్మికులు కోరుకున్నారు.

చైనాలో తిరుగుబాటు ప్రమాదం

కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

పెకింగ్, జూన్ 13. సిద్ధాంత విప్లవాల ఏరివేతకు కార్యక్రమం సందర్భంగా చైనా అంతటా ప్రస్తుతం జీవన్మరణ పోరాటం సాగుతోందని చైనా కమ్యూనిస్టుపార్టీ ధ్రువీకరించింది.

విప్లవ వ్యతిరేకశక్తులు తిరుగుబాటు జరవవచ్చునని పార్టీ హెచ్చరించింది.

ప్రస్తుతం సాగుతున్న పోరాటం ఇది వరకెన్నడూ సంభవించలేదని పార్టీ సిద్ధాంత పత్రిక "రెడ్‌ఫ్లాగ్" తాజాసంచికలోవ్రాసింది.

ఇందిరాగాంధి మాస్కో పయనం

జూలై మూడవ వారంలో

న్యూఢిల్లీ, జూన్ 13 : జూలై మూడవ వారంలో శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో సందర్శనార్థం వెళ్లగలరని, దీనికి సంబంధించిన అధికార ప్రకటన ఒకటి రెండు రోజుల్లో వెలువడ గలదని తెలుస్తోంది.

శ్రీ కోస్యిగిన్ లోగడ అందజేసిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని లూనా సంచరణ యాత్ర చేయనున్నారు. బుఖారా మాస్కోలో ఆమె 3, 4 రోజులు ఉంటారు.

హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్స్ కర్మాగారం

వచ్చే ఏడాదికి పూర్తి

బెంగుళూరు, జూన్ 13: హైదరాబాద్‌లో ఇప్పుడు 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మింపబడుతున్న ఎలక్ట్రానిక్స్ కర్మాగారం వచ్చే ఏడాదికి పూర్తిఅయి ఉత్పత్తి ప్రారంభిస్తుందని కేంద్ర రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ పి. యం. థామస్ ఇక్కడ వెల్లడి చేశారు.

ఈ ఏడాది అంతానికి పరికరాలను అందించే కార్యక్రమం ప్రారంభం అవుతుందని మంత్రి విలేకరులకు చెప్పారు.

మిగ్‌లకు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలు ఇక్కడ తొలుత ఉత్పత్తి అయినప్పటికీ అటు తర్వాత దేశంలోని రెండవ ఎలక్ట్రానిక్ కర్మాగారంగా ఇదివృద్ధి అవుతుంది.

ప్రయివేటు విద్యా సంస్థల క్రమబద్ధం

సమూలం బిల్లుపై విద్యామంత్రుల సమావేశంలో చర్చించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 13

దేశంలోని ప్రయివేటు విద్యాలయాలను క్రమబద్ధం చేయడానికి, అదుపులో పెట్టడానికి వీలుగా ఒక "సమూలబిల్లు" రూపొందించబడింది. దీనిపై యీనెల 18, 19 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమయ్యే విద్యామంత్రులు పరిశీలించుతారు.

దేశంలో అవేకంగావున్న ప్రయివేటు విద్యాసంస్థలలో జరుగుతున్న క్రమక్రమాల్ల గురించి, వాటిపై అదుపు ఆజ్ఞ లేకపోవడం వాటి అనేక వ్యవహారాలు పార్లమెంటులోను, కేంద్ర విద్యాసలహాసంఘంద్వారాను, ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. వాటిపై అదుపులో వుంచుటకునే యీ సమూలా బిల్లుసూచనం చేయడం జరిగింది.

ఈ 'బిల్లు' మసాయిదాను అన్ని రాష్ట్రాలకు పరిశీలనార్థం పంపడం జరిగింది. ఒక్కరాష్ట్రం మంచిపని మిగతా రాష్ట్రాలు మంచి యింకా యెటువంటి సమాధానాలేదు. జమ్మూ, కాశ్మీర్ మాత్రం ఈ సమూలా విధులు, నియమాలు అమలు చేయవలసిందిగల బిల్లును ప్రవేశపెట్టేటందుకు తన సుముఖతను వ్యక్తం చేసింది.

ఈ సమూలాబిల్లులో ప్రయివేటు విద్యాసంస్థలను అదుపు చేయడానికై చేయబడిన కొన్ని నియమాలు యిలా వున్నాయి:

ప్రయివేటు విద్యాబోధనాలయా లేవీ కూడా తగినపూర్వకమైన అనుమతి లేనిదే నడవరాదు. ఈ విద్యాలయాలకు అనుమతిని యివ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఒక అధికారినో లేదా అధికార యంత్రాంగాన్నో ఏర్పాటు చేస్తుంది.

ఇట్టి ప్రయివేటు విద్యాలయాల 'లడిఖి'కి 'లడిటింగ్'కి కూడా యీ బిల్లులో అవకాశాలు కల్పింపబడ్డాయి.

నియమాలను ఉల్లంఘించే సందర్భంలో 'బాల్మావా' విధించే పాక్షికమైన కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు యీ బిల్లు అనుమతి.

ఈ సమావేశంలో చర్చింపబడే యితర అంశాలలో ముఖ్యమైనవి కేంద్ర మంత్రి శ్రీ చాగ్లా వేసిన సూచన. రాష్ట్రాలలోని స్వవిద్యాలయా లన్నైనా సరే ఏదైనా ఒక 'బిల్లు' పంపుతూను, కేంద్ర విద్యా సాధ్యతాశాఖతోను సంప్రదించే అవసరాన్ని ఉంచాలని అని శ్రీ చాగ్లా సూచించారు.

బీహార్ రాష్ట్రంలో వడదెబ్బకు 313 మంది దుర్మరణం

పాట్నా, జూన్ 13:బీహార్‌లో మునెన్నడూ లేనంత తీవ్రంగా వేడిగాడ్పు వీస్తున్న ఫలితంగా ఇంతవరకూ313 మందిమరణించారని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వార్తలుతెలియజేస్తున్నాయి.

ఒక్క పాట్నాలోనే 130 మంది వడదెబ్బకు మరణించారు.

లత్యధికంగా వడదెబ్బ తగిలే గ్రామప్రాంతాలలో, వడదెబ్బ తగిలినవారి సంఖ్య సాధారణంగా తెలియరాదు. గనుక, వడదెబ్బవల్ల మరణించిన వారి సంఖ్య యింతకన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా ఉంటుందని భావించబడుతున్నది.

స్మశానం వద్ద కాట్టెలు అమ్మే వర్తకుడు, నిన్న నాలుగువందల మృత దేహాలు యిక్కడ దహనం చేయబడినవనీ, వాటిలో సగానికి పైగా వడదెబ్బవల్ల మృతులైన వారి దేహాలు అని రికార్డు చేయబడిందనీ, పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

హైదరాబాద్, జూన్ 13: అఖిలభారత కస్టమ్స్, ఎక్సైజ్ సంఘం సిలో మండలి సమావేశం సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టిబ్రేంద్ర చౌధురి జూన్ 17 వ తేదిన హైదరాబాద్ రాగలరని ఇప్పుడు నిర్ధారణగా తెలుస్తున్నది.

నేషనల్ ట్రాన్సిస్టర్
రూ 68 లకు మాత్రమే.

అన్నిట్రాన్సిస్టర్లు జపాన్‌లో తయారైనవి. పెద్దరేడియోవలె ధ్వనించును. శక్తివంతమైన రిసెప్షన్. మీరు నడుస్తూ సంగీతము వినేందుకు వీలుగా బెల్టులు స్ట్రాపులో పంపబడును. 2 యేండ్లు వారంటీ. 2 టార్చి సెల్సుతో పనిచేయును. వినుటకు పూర్తి స్పీకరుతో పంపబడును. వి.పి. పార్టీలు రు. 4 అదనం. మీఆర్డరు నేడే పంపండి
VERMA &CO.,(A P) Post Box No 1222, Delhi-6

ఏజెంట్లు కావలెను

మంచి కమీషన్‌మీద మా కాల్సులు, పర్సింగులు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. కాంటాక్టు ఉచితము. బహుమతులు అందును. Sehgal Knitting Works, Ludhiana.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, వచిత్ర వారపత్రిక, భారతులను వారిస్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకుమ్యూనోవెండర్లు కావలెను

ఊరు:	జిల్లా:
పండూరు	— గుంటూరు
విజయపురి సౌత్	— గుంటూరు

మనేజరు, ఆంధ్రపత్రిక

నెల్లూరుజిల్లా జడ్జీవారి కోర్టులో

I. A. S. 321 & 322 of 65
A.S. 20 of 65

విష్ణుమూల రుక్మాణమ్మ—పిటిషనరు.
పారిచర్ల వీరమ్మ, వగైరా—రెస్పాండెంట్సు.

శంకరమ్మ వగైరా—రెస్పాండెంట్సు.

20—8—65 తేదిన లపీట్ త్రోసివేయుచూ జెసినఉత్తరువును రద్దు చేయుటకున్ను, అన్ను అపీలెంటుగామార్పుటకున్నూకోరుచూ పైపిటీషన్లు దాఖలుచేసినందుకు వాటిమీద 1వరెస్పాండెంటుకునోటీసుకు17-6-66తేదికి వాయిదా వేసియున్నారు. ఆ దినం ఉ. 11 గం.కు కోర్టుకుహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను.

ఎం. వి. సంజీవయ్య, పిటిషనర్‌వకీలు.

నేవల్ స్టోర్స్ డిపో,
విశాఖపట్నం

నేవల్ స్టోర్సుకుచెందిన పనికిరాని ఇత్తడి, అల్యూమినియము కలిసిన తుక్కు, లోహము వగైరాలు, ఎలెక్ట్రిక్ కేబిల్సు, పాతపత్రాలు, కాన్‌వాస్, బక్కెట్లు, డ్రమ్ములు, ఎసెసరీ భాగములు మరియు యింకా అనేకరకములైన యితర వస్తువులు భారీయెత్తున విశాఖపట్నం నేవల్‌స్టోర్స్ డిపోవద్ద 1966 జూలై 14, 15 తేదీలలో బహిరంగవేలములో విక్రయింపబడును. ఈ సామగ్రులను, స్టోర్స్‌వద్ద 1966 జూలై 9, 10, 13 తేదీలలో ఉదయం 9 నుండి సాయంత్రము 4—30 గంటలమధ్య తనిఖీ చేసికొనవచ్చును. విజయము పొందిన పాటదారు వెంటనే పాటమొత్తంలో 25% డిపాజిట్‌చేసి మిగిలిన మొత్తమును వేలం తేదీముందు ఆరు దినములలోగా, స్టేట్ బ్యాంక్/ట్రెజరీలో చెల్లించవలెను. వివరములను ఆఫీసర్—ఇన్—ఛార్జి, నేవల్ స్టోర్‌డిపో, విశాఖపట్నం—9 వారినుండి పొందవచ్చును.

DA—4(20)/66

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

ఎస్. వి. శిల్పకళా శిక్షణ కేంద్రము, తిరుపతి

తిరుపతి, ఎస్.వి. శిల్పకళాశిక్షణ కేంద్రమునందు బోధింపబడు 4 యేండ్ల కోర్సులో ప్రవేశము పొందుటకై 30—6—66తేదిన లేక అంతకుముందుగా సూపరింటెండెంట్, ఎస్. వి. స్కల్‌ప్చర్ ట్రెయినింగ్ సెంటర్, తిరుపతివారికి చేరునట్లు పంపగోరబడునున్నవి. దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కావలసినవారు సూపరింటెండెంట్, ఎస్. వి. స్కల్‌ప్చర్ ట్రెయినింగ్ సెంటర్ తిరుపతి వారికి తగిన స్టాంపు, స్వంత అడ్రసుగల కవరు పంపి పొందవచ్చును.

శిక్షణ కాలపరిమితి 4 యేండ్లు. బోధన రెండు భాషలలో నడుపబడును. అవగా (1) తెలుగు, (2) తమిళము. అభ్యర్థులకు మొదటి యేడాదిలో స్టయిఫెండుగా నెలకు రు.40/— వంతునను, అటుతరువాత ప్రతి యేడాది రు. 5/—వంతున యీ స్టయిఫెండు పెంచబడును. ఉచిత నివాసవసతి కూడా యేర్పాటు చేయబడును.

అర్హతలు & వయసు : అభ్యర్థులు కనీసము IV ఫారమైనను, తెలుగు లేక తమిళం మరియు ద్రాయింగునందు 40% మార్కులకు తక్కువ లేకుండా పాండి పరీక్ష అయి వుండవలెను. సంస్కృతము చదివిన వారికి ప్రాధాన్యత చూపబడును.

ఈ కోర్సులో ప్రవేశము పొందగోరు అభ్యర్థులు 16—7—1966లోపుగా 14 యేండ్లకు తక్కువగాను లేక 20 యేండ్లకు అధికముగాను వుండకూడదు. విగ్రహములు తయారు చేయుటలో ప్రత్యక్షానుభవముగల శిల్పకారుల కుటుంబములకు చెందిన అభ్యర్థులకు వయోపరిమితి రెండు యేండ్లవరకు పెంచబడును.

తిరుపతి, 8—6—66. } కే. ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శ్రీవెంకటరత్నం మెమోరియల్ కాలేజి
ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు, తణుకు.

(ఆంధ్రప్రదేశ్ సంస్కృతి విద్యాశాఖ డైరెక్టరుగారి అనుమతిపొందినది)

ఇందు నేర్పబడుచున్న కోర్సులు

(1) హాండ్‌లూమ్ వీవింగ్ అండ్ అగ్రికల్చరు 2 సం.లు.
(2) టైలరింగు అండ్ నిట్టింగు. 2 సం.లు.
(3) కార్పెంటరీ అండ్ కాబినెట్ మేకింగు. 3 సం.లు.
(4) కార్డ్ బోర్డ్ అండ్ పాపిఎ మాచిఫికేషనింగు. 2 సం.లు.

1966—67 సం.మునకు ఈ క్షణ కేంద్రమునందు క్షణ పొందగోరు బాల—బాలికలకు ఉచిత భోజన, వసతి సదుపాయములు గలవు. 5 వ తరగతినుండి 12 వ తరగతి వరకు ఇందు ప్రవేశమివ్వబడును.

వీవింగు అండ్ అగ్రికల్చర్ కోర్సుకు 8 వ తరగతి పైబడి యుండవలెను. అన్ని జాతులకు ప్రవేశ మివ్వబడును. ప్రవేశముకోరు బాల—బాలికలు, ఇన్‌స్ట్రక్టర్లు, మనియార్డరుద్వారా రూ. 1—00 కరస్పాండెంటుగారికి పంపించినయెడల దరఖాస్తు ఫారములు అండ్ ప్రాస్పెక్టసు పంపించబడును. నింపి చేసిన ఫారములు సవివరముగా పూరించి 15—7—66 సం.లు తేదీ లోపుగా చేరునట్లు పంపించి, మనీఆర్డరు పంపి రూ. 30—00 లు (ముప్పది రూపాయలు) ఫీజులో వచ్చు జాయిన్ కావలయును.

తణుకు, 10—6—66. } మేనేజరు & కరస్పాండెంటు.

కావలెను

పి.యు.టి., తెనుగుపండితులు (Gr. i&ii) సైన్సు, లెక్కలు టి.యు.డిలు. కరస్పాండెంట్, పి. వి. ఆర్. హైస్కూలు. ద్రాక్షారామ, తూ. గో. జిల్లా.

అమ్మకము

డీసెల్ ఇంజనులో పనిచేయుచున్న లైన్ విక్టర్ అమ్మబడును. గంటకు 100 అడుగుల తవ్వకాలుకలవు. వివరములకు: కె. సి. పాల్. వెంకటగిరి, ఫోన్ నెం.9 & 90, అమలాపురం, తూ.గో.జిల్లా.

వివాహమునకు - ముందు - వెనుక

బాల్య ప్రాయములో నున్నత్వం పొందివుండు దాంపత్యకాలమునందుగల సుఖము పొందుటకు, పొయిన శక్తిని తిరిగి పొందుటకు ఎటువంటి కారణంచేతనైనను మీరు బలహీనతపొందివుండి నట్లయితే వద్దు. నేడే డాక్టర్ చౌదరి గారిని సంప్రదించి పోయిన శక్తిని బలపరచుకోండి.

చౌదరి డిస్పెన్సరి.

బ్రాంచ్: ఉడిపికేఫ్ రూం నెం.1, ఆంధ్రప్రభ ఆఫీస్ ప్రక్క, గాంధీనగరం, విజయవాడ—3. నెం. 2, రిచ్ స్ట్రీట్, పి. ఆర్. అండ్ సన్స్ వెనుక ప్రక్క, మవుంట్‌రోడ్, మద్రాసు—2.

కావలెను

1. ఆటోటెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్, 2. పోర్టేబుల్ టెలిఫోనులైన్సు, 3. భూగర్భ టెలిఫోను కేబుల్స్ నిర్వహించుటయందు అనుభవము కలిగి, తంతితపాలాశాఖలందుండి ఉద్యోగ విరమణచేసియున్న ఇంజనీరింగు సూపర్‌వైజర్ వర్గవర్ధనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వేరు, వయస్సు, యోగ్యతలు, అనుభవం, తీసుకున్న ఫీసును ముద్రగు విదలములతో సహా కాగితముమీద వ్రాసిన దరఖాస్తులు 5—7—1966 తేదీ ఉదయంగాని అంతకు ముందుగాని క్రింద సంతకము చేసిన వారికి చేరవలెను.

చీఫ్ ఇంజినీర్, క్రిష్ణా లం. ప్రాజెక్టు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

హైదరాబాద్‌నుండలి ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాలలో అయుర్వేద—(ప్రవీణ్ (బి. ఎ. ఎం. & ఎస్.) డిగ్రీని స్వజామియా తిబ్బి కళాశాలలో కమిల్—ఇ—టిబ్—ఇ— జర్హట్(బి. ఎం. యు. ఎస్.) డిగ్రీని పొందుటకై, వాలుగు సంవత్సరములకాలము విద్యాబోధనలో అటుపైన ఆరునెలలకాలమునిర్బంధ ఇంటర్నిషిప్‌తోను నడుపబడు శుద్ధ ఆయుర్వేద మరియు స్వచ్ఛపైన యూనాని కోర్సులందు ప్రవేశము పొందుటకై, హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులు లేక దానికి సమానమైన అర్హతలు పొందియున్న అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ క్రిందివానిలో యేదైన ఒక అదనపు అర్హత పొందినవారికి ప్రాధాన్యత క్రమమునను పరిరంచి ప్రత్యేకత చూపబడును.

శుద్ధ ఆయుర్వేద కోర్సు	యూనాని కోర్సు
1. ఎం.బిబిఎస్ (సంస్కృతము)	1. మౌల్వీ కమిల్
2. ఎం.బిబిఎస్(హిందీ)	2. మౌల్వీ ఫాజిల్
3. ఎం.బిబిఎస్(తెలుగు)	3. మౌల్వీ ఆలిమ్
	4. మౌల్వీ
	5. మున్షీ ఫాజిల్

వయస్సు : ఈ కోర్సులో ప్రవేశము పొందగోరు అభ్యర్థులు 1 జూలై 1966 తేదీనాటికి పదునెనిదు యేండ్లవయస్సు నిండినవారుగా వుండవలెను.

ప్రవేశమునకుచెందిన దరఖాస్తు ఫారములు ప్రాస్పెక్టసు మరియు పూర్తి వివరములగల సిలబసు గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజి, ఫిరిజందా ప్రిన్సిపాల్‌నుండి పనిచేయు స్వజామియాతిబ్బి కాలేజి, చార్‌మినార్, హైదరాబాద్, ప్రిన్సిపాల్‌నుండి పొందవచ్చును. ఇందుకై స్వయముగాగాని లేక 50 పైసల పోస్టేజి, స్వంత అడ్రసుగల కవరు పంపినగాని, పొందవచ్చును. భర్తీచేసిన దరఖాస్తు ఫారములు ఆయా ప్రిన్సిపాల్సుకు 30 జూన్ 1966 తేదీ సా. 5 గంటలకు మించకుండా చేరునట్లు పంపవలెను.

హైదరాబాద్, 4—6—66 } జి. హనుమంత రెడ్డి, స్పెషల్ ఆఫీసరు, ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంట్.

రైలు సత్యాగ్రహం

రాయ్‌బాగ్ వద్ద స్త్రీల సభా

306 మంది అరెస్టు

రాయ్‌బాగ్ (మైసూరు), జూన్ 12 : హుబ్లీనుండి పూనా వెడుతున్న ప్యాసెంజరును, రాయ్‌బాగ్ వద్ద నిలిపివేయటం వలన, నేడు పురుషులు 6 గురు స్త్రీలతో సహా మొత్తం 306 మంది సత్యాగ్రహులను అరెస్టుచేశారు. ఈ రాయ్‌బాగ్ బెల్గాంకు 62 మైళ్ళు.

ఈ సత్యాగ్రహం, మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదం. పరిశీలనకు సంఘమును వేయాలనే ప్రతిపాదనను సరిగ్గా బెల్గాం జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సంఘం ఆరంభించిన శాంతి నిలిపివేత అందోళనలో భాగంగా జరిపారు.

ఈ ఆందోళన మూడురోజుల క్రితం ఆరంభం అయింది. మొత్తం అయిదురోజులు సాగుతోంది.

అరెస్టయినవారిని బెల్గాం తీసికొనివెళ్లారు. వారిలో పాలమందిని వెంటనే విడుదలచేయటం జరుగుతుందని పోలీసులు పేర్కొన్నారు.

14 వ తేదీన బెల్గాం శాంతి స్థాపనలో 500 కు పైగా పాలంటీరులు సత్యాగ్రహం చేయుగలరని ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న ఒక వ్యక్తి తెలియచేశారు. వ్యాపారస్థులు, దుకాణదారులు, విద్యా సంస్థలు బంద్ బెల్గాం జిల్లా అంతటా, పాల్గొని జరుపవలసిందిగా అయిన విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

బుధవారం; జూన్ 15

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 ఎమ్. శ్రీరామానుజాచారి 7.45 జి. వి. శ్రీరాములు 8.30 ఖయాల్.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రదర్శి 2.00 సుగమసంగీత.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 5.50 పద్యపఠనం 6.15 ప్రాంతీయవార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యాపకాయిక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 చిత్ర సీమ 7.45 కాలచక్రం 8.00 నాటిక 8.30 లలితసంగీతం 9.45 జి. వి. శ్రీరాములు 10.00 సమరస్ 10.35 జనగణమన.

హైదరాబాద్—బి
(89.42 మీ)

ఉ. 6.00 ఎ వరకు 8.00 ఎ వరకు.

మ. 12.30 ఎ వరకు 2.10 వాద్యసంగీతం 2.10 ఎ వరకు.

సా. 5.30 ఎ వరకు 9.30 ఎ వరకు 9.45 ఎ వరకు 9.45 ఎమ్. సీతారామానుజాచారి 10.30 ఎ వరకు 10.35 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్య సంగీతం 7.15 హైదరాబాద్ వరకు 7.45 హిందీపాటం 8.30 హైదరాబాద్ వరకు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 వాద్యబృందం 6.15 ప్రాంతీయవార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యాపకాయిక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 నేడు—రాత్రి 8.00 బహుత్రి 8.30 చిత్రతరంగిణి 9.45 అన్నమయ్యకీర్తనలు 10.35 జనగణమన.

మద్రాస్—ఎ
(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 ఎ. ఎమ్. అనంతగోపాలన్ 7.00 వాద్యసంగీతం 7.10 'బలి మిగు భారతం' 7.30 సంగీత వృత్తం 8.15 పదోలిన్ సంగీతం 9.00 చిత్రగానం 9.30 వి. నేమలత 10.00 అనంతగోపాలన్ 10.30 మధురగీతం.

మ. 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.30 కె. లక్ష్మణ్ 1.40 వాద్యసంగీతం.

సా. 5.30 వి. లలితాశాస్త్రి 6.20 చిత్రగానం 8.00 నాటకం 8.30 నడాబద బ్రహ్మేంద్ర కృతులు 9.30 కొత్తపాటలు 9.45 వాద్యసంగీతం 10.00 కె.లక్ష్మణ్ 10.30 చిత్రగానం 11.00 రాజగోపాల శర్మ 12.00 జనగణమన.

మద్రాస్—బి
(211.3 మీ)

ఉ. 6.00 ఎ వరకు 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరకు.

మ. 11.55 ఎ వరకు 1.00 పాశ్చాత్య సంగీతం.

సా. 5.30 పాశ్చాత్యసంగీతం 6.05 ఎ వరకు 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వి. లలితాశాస్త్రి 7.15 చిత్రగానం 7.30 గిలమాట 8.00 బహుత్రి 8.30 వాద్య గోష్ఠి 9.45 ఎ వరకు 10.35 జనగణమన.

కావలెను

వేదసమాజం సంస్కృత ఉన్నతపాఠశాల సాలారునందు పూర్తి యోగ్యతగల లూ దగువనుదవారించిన ఉపాధ్యాయులు కావలెను. ఉద్యోగములాయు.ము.గవర్నమెంటులమోదించిన జీతములోసంగబడును.అర్హులు 25—6—66 లోగా కరస్పాండెంటుకు పంపవలెను. అర్హులకును ఇన్‌స్పెక్టరు ఆఫ్ వారియంటల్ స్కూల్స్, గాంధీనగరము. విజయవాడ—3 కు పంపవలెను.

1. బి. ఎస్సి., బి.ఇడి.—లెక్కలు,సైన్సు
1. గ్రేడు II తెలుగు పండితుడు.
2. గ్రేడు II సంస్కృతపండితులు
1. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడు.
1. పి. యి. టి. లోయరు గ్రేడు.

కరస్పాండెంట్. వేదసమాజం వారియంటల్ మిడిల్ స్కూల్, సాలారు.

తూర్పుపాకిస్తాన్‌లో గట్టి సైనిక గస్తీ

అల్లర్ల వార్తలు బయటకు అందకుండా ప్రభుత్వం కట్టుదిట్టాలు

కలకత్తా, జూన్ 13 :

తూర్పుపాకిస్తాన్‌లో అన్ని జిల్లా కేంద్రాలలోను సైనిక గస్తీ గట్టిగా ఏర్పాటు చేయబడ్డది.

గతవారంలో తూర్పు పాకిస్తాన్ నలుమూలల వ్యాపించి పోరుతూ చెలరేగిన అల్లర్లను పురస్కరించుకుని యీ సైనిక కట్టుదిట్టాలు చేయబడ్డాయి.

అన్ని ప్రధాన నగరాల వీధులలోను కర్ఫ్యూను చేయబడ్డ సైన్యాల గస్తీతో తూర్పు పాక్ శత్రుతో దళాలు ప్రత్యేక అందగా నిలబడి వున్నాయి.

ఇంకా భారీఎత్తున సిట్టుదిట్టం చేయబడిన పశ్చిమపాకిస్తాన్ ప్రభుత్వ ఆధ్వర్యం ప్రజలలో భయాందోళనలను కలిగించకుండ మరియు ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

జూన్ 6 తర్వాత బొత్తిగా చిన్న చిన్న అల్లరి, ఆందోళనలు చెలరేగిన మారుమూల ప్రాంతాలలో కూడా పెద్ద గస్తీ ఏర్పాట్లు చేయబడినాయి. గత రెండు రోజులుగా ఎక్కడా ఏమంటే "అల్లర్ల"వార్తలు అందకపోయినా పోలీసులు, స్వయంప్రవృత్తి కోరే ఉద్యమ సానుభూతి పరులలో సహా పలువుర్ని అరెస్టు చేస్తున్న వార్తలు నిరాటంకంగా అందుతున్నాయి.

ఇప్పుడు పరిస్థితి యిలా ఉండగా యీ రాజకీయ పరిస్థితులను ప్రపంచ పత్రికలు అందకుండా తగిన కట్టుదిట్టాలు పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్నది.

పాంతీయ వార్తా పత్రికలకు మాత్రమే యీ అలజడి వార్తలను పరిమితం చేసి ప్రతిపర్యాయం యీ ప్రభుత్వం తీసుకున్నది. ఇస్లామాబాద్, లాహోర్, సర్గోధా, పాకిస్తాన్ ఆబ్జర్వర్ పత్రికలు ఒకటికి పొరపాటున అయినా ఒక ప్రతి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోబడ్డాయి. దినపాలోకోకుండా పోల్చి ఏ వరసు తీసుకెళ్లినా సరదేశియైనా సరే యీ పత్రికలను ఏ విధంగాను తీసుకునిపోవడాన్ని లంక్షలు ఉన్నాయి. ఈ పత్రికలన్నీ తూర్పు పాకిస్తాన్‌కు పరిపాలనా స్వయం ప్రతిపత్తిని కోరుతున్నాయి. పిటీ కొన్ని ప్రతులను అవాసి తగిలు వెంటనే వారు కొందరు తూర్పు పాకిస్తాన్ సరిహద్దులను దాటివేయు యత్నించి కృతకృత్యులైనారు.

—:o:—

పాక్‌కు రష్యా ఆయుధాలు పంపటం లేదు

సోవియట్ వర్గాల వెల్లడి

మాస్కో, జూన్ 13 : పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించిందంటూ పాకిస్తాని పత్రికలో పడిన వార్తలు యదార్థంకావు.

ఈ వార్తలమీద వ్యాఖ్యానించవలసిందని సోవియట్ వర్గాలవారిని కోరగా, అవి పూర్తిగా నిరాధారమైనవని వారు అన్నారు.

విదేశాలలో భారతవస్తు విక్రయం

వాణిజ్య వర్గాలకు శ్రీ సంజీవయ్య ఉద్బోధ

బొంబాయి, జూన్ 13 : విదేశాలలో భారతీయ వస్తువులకు ఇప్పటికన్నా ఎక్కువగా విపులం అయిన విధంగా స్వంత ప్రయోజనాలను ప్రయత్నంలోకి తీసుకురావాలని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సంజీవయ్య నేడు వాణిజ్యవర్గాలకు తెలియజేశారు. కాలప్రమేణా కొన్ని విదేశీయ ప్రయోజనాల విధంగా భారతీయ ప్రయోజనాలు కూడా ప్రపంచ ప్రజ్ఞాతి అర్థించుకొనగలని ఆయన అన్నారు.

ప్రయోజనాల స్వంతదారుల పర్యవేక్షణలో నేటి పర్యావరణం అయిన ప్రసంగించారు.

దేశీయ ప్రయోజనాలను పెంచుటకు సంస్థలలో భారతదేశంలో ప్రత్యేకంగా యజమానులు ఉపయోగించుటానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని అయిన అన్నారు.

అయితే ప్రయోజనాలకు ఉపయోగానికి (శ్రమకున్న) పరిశ్రమలు చేసే విషయంలో పని. రీత్య ప్రభుత్వం పాలుల ప్రయోజనాలను దేశంలో పరిశ్రమలు, పర్యాటకం అభివృద్ధిని దృష్టిలో పుంచుకొనాలని వుందని అయిన చెప్పారు.

అరుణాచలంలోపుండే పెట్టను (అపెక్షస్) అప్ అరిజిన్ ప్రస్తావించి అవి ఎంతో ప్రయోజనకరం అని, ఎగుమతులను ప్రోత్సహించే కనుక అవి జాతీయ లక్ష్య వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేయగలవని ప్రధానమంత్రి అన్నారు.

అంతంలోపుండే పెట్టను రక్షణ చేసుకోవడంద్వారా వాటిని మరియూ ఉపయోగించుకోకుండా కాపాడుకోవడానికి ఉత్తమ మార్గం అని ఆయన అన్నారు.

అయితే తగిన అంతర్జాతీయ ఒప్పందాలు పుంజుకుని చట్టబద్ధమైన రిజిస్ట్రేషను వలన ఉపయోగం ఎక్కువ ఉండదని ఆయన అన్నారు.

హరిత ఒప్పందములకు సమ్మతించటం విషయంలో భారత్ జాగ్రత్తగా ఆలోచించి వ్యవహరించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఈ విషయంలో 1965 పేటెంట్సు బిల్లు, ఆహారధాన్యభద్రత తరువాత తుది నిర్ణయం జరగవచ్చని ఆయన అన్నారు.

తూలోపల ఇతర దేశాలతో ద్విపాక్షిక ఒప్పందాలు, ఇబ్బందులను కొంతవరకు సడలించవచ్చని ఆయన అన్నారు.

ఇతర దేశాలతో ద్విపాక్షిక ఒప్పందాలు గాని లేక దేశాలతో ఒకేసారి ఒప్పందం కుదుర్చుకోవాలనిగాని అందరికీ ప్రయోజనకరంగా వుండేట్లయితే భారత్‌కు సమ్మతమేనని శ్రీ సంజీవయ్య అన్నారు.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనకు వ్యతిరేకత

పంజాబీసుబా ప్రాంతం మంత్రుల వైఖరి

చండీగఢ్, జూన్ 13 : పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను వ్యతిరేకించాలని పంజాబీ సుబా ప్రాంతానికి చెందిన కొందరు పంజాబ్ మంత్రులు నేడు నిర్ణయించారు.

ఈ మంత్రులు నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నివాసభవనంవద్ద సమావేశమైనారు.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు నేటి సాయంకాలం సమావేశమయ్యేలోగా కేంద్ర నాయకులను కలుసుకోవాలని, పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టకుండా చూడవలసిందిగా వారిని కోరాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

పంజాబీ ప్రాంతానికిచెందిన అకుగురు కాంగ్రెస్ సభ్యులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ కేంద్ర దేశీయాంశమంత్రి శ్రీ నందాలో సెలిఫోన్‌లో మాట్లాడి, పంజాబీ మంత్రుల నిర్ణయాన్ని తెలియజేశారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఢిల్లీ బయల్దేరి వెళ్ళారు.

భారత వస్త్రాలపై సర్‌చార్జి తొలగింపు

బ్రిటన్‌పై భారత్ ఒత్తిడి

తెచ్చే సూచన

న్యూఢిల్లీ, జూన్ 10 : భారతీయ చేనేత వస్త్రాలపైనా, కార్పెట్లపైనా బ్రిటన్ విధించిన 10 శాతం సర్‌చార్జిని రద్దు చేయాలని జూన్ 13 నుండి 16వ తేదీ వరకు జరిగే కామన్వెల్త్ వాణిజ్య మంత్రుల సమావేశంలో భారతదేశం కోరగలదు.

బ్రిటన్ విధించిన యీ సర్‌చార్జి వలన బ్రిటిష్ పౌరులు యీ వస్త్రాలను విరివిగా కొనటానికి వీలుకల పోతున్నది.

లండన్‌లో జరిగే కామన్వెల్త్ వాణిజ్య శాఖామంత్రుల సమావేశంలో యితర విషయాలతో బాటు సమిష్టి విపణిలో బ్రిటన్ చేరే సమస్యను కూడా చర్చిస్తారు.

రూపాయి మారకం విలువ తగ్గించటం కారణంగా యీ సమావేశంలో పాల్గొనే వాణిజ్య మంత్రి శ్రీ షా జాన్, బుడాపెస్ట్, మాస్కో ప్రయాణాలు రద్దు చేసుకొన్నారు.

లండన్ నుండి తిరుగు ప్రయాణంలో అయిన జెట్ విమానంలో అగ్ర యుగోస్లావియా యిచ్చే 60 లక్షల రూపాయల ఋణ ఒప్పందంపై సంతకాలు చేస్తారు.

—:o:—

మైలో విడుదల ధర తగ్గింపు

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12: మైలో విడదల ధర క్వింటాలో 40 రూపాయలనుంచి 33 రూపాయలకు తగ్గిస్తూ కేంద్రప్రభుత్వం ఉత్తర్వు చేసిందని, ఈ ధర జూన్ 10 వ తేదీనుంచి అమలులోనికి వచ్చిందని పౌర సరఫరాలశాఖాధ్యక్షుడు డైరెక్టర్ తెలిపారు. ఆగస్టు నెలలో సమావేశమైన కేంద్ర ఆహార సలహా మండలి సిఫారసు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఆహార వాణిజ్య సంస్థనుంచి మైలో క్వింటాలు 37.59 రూపాయలకు లభిస్తున్నది. పాత విడుదల ధరకు, కొత్త విడుదల ధరకు మధ్యగల తేడాను భర్తీ చేసేందుకుగాను, రాష్ట్ర ప్రభుత్వం, హోల్‌సేల్ వ్యాపారులకు తదితర చిల్లర దుకాణదారులవద్దనున్న పరకుమ్మ అంచనాపై చిల్లరదుకాణదారులవద్ద నున్న పరకుమ్మ నిలువలు సరిదూసిన పిదప భర్తీకోసం పెట్టుకొన్న దరఖాస్తులను పరిశీలించటం జరుగుతుందని కూడా ఆ ప్రకటన తెలుపుతున్నది.

—:o:—

అశోకమెహతా మాస్కో ప్రయాణం వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 12: ప్రణాళికా మంత్రి లమ సోవియట్ యూనియన్ యాత్రను వాయిదా వేసుకున్నట్లు తెలియవచ్చింది.

జూన్ నెలాఖరుకు అయిన సోవియట్ యూనియన్‌కు వెళ్లవలసివున్నది. బహుశా అయిన శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో సందర్శన నానంతరం వెళ్లవచ్చునని భావింపబడుతున్నది.

—:o:—

టి. ఎల్ శంకర్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి. శంకర్ ఐ. ఏ. ఎస్. తెలుగుదేశాలపాలు జపాన్ వెళ్లుతున్నందున, ప్రస్తుతం ప్రభుత్వ పారిశ్రామిక శాఖ ఉప కార్యదర్శిగా ఉంటున్న శ్రీ టి. ఎల్. శంకర్, ఐ. ఏ. ఎస్. ఆయన విధులను కూడా నిర్వర్తిస్తారు.

సంజీవయ్య విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

టాలలోను దేశీయమైన భాగాలు 90 శాతం దాకా పెరుగుతున్నందుకు మంత్రి హర్షంవెలిబుచ్చారు. కాని ఈబల్లల్లో వాడే ముడి పదార్థాలలో కొన్ని విదేశాలనుంచి వచ్చేవి కనుక ధరలో. వినియోగించ డమే శాతం 10నాన్ పెక్కువే ఉంటుం దన్నారు.

దేశీయమైన ప్రతిభను పుష్కలంగా వున్నదని చెప్పుకుంటుంటుకు పరిశ్రమ ప్రయత్నం చేయాలి అన్నారు.

ఒక సారి పరిశోధన సంస్థను, సాంకేతిక విజ్ఞానాన్ని ఏర్పాటు చేయాలనే సూచనపై తాను హర్షం ప్రకటించారు.

"యీ పరిశ్రమకు అవసరమైన ఉక్కు విషయంలో తన మంత్రిత్వ శాఖ ఉక్కుమంత్రిత్వశాఖతో చర్చించి దేశీయంగా యీ అభివృద్ధియే యత్నం చేస్తున్నామని ఆయన అన్నారు.

కొన్ని కూర్మెలాలో తయారైన "ఉక్కు కులు" యీ పరిశ్రమకు పనికి వస్తాయని కొందరు నిపుణులంగీకరించినట్లు తమకు తెలిసిందని శ్రీ సంజీవయ్య అన్నారు.

పాత మిశ్రమంలోలు, యితర సాధనాలు దేశీయంగా సరఫరా చేసేటందుకు వెళ్తేరు ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

విదేశాలలో భారతీయ ప్రతిష్ఠ

సైనిక ప్రభుత్వాన్ని సమర్థిస్తూ రోమన్ కాథలిక్కుల ప్రదర్శన

జాన్సన్ వైఖరికి నిరసనగా ఇద్దరు బౌద్ధులచే చేతి వ్రేళ్ళు ఖండన

హుయాన్, దక్షిణవియత్నాం, జూన్ 13 : దక్షిణ వియత్నాంలోని సైనిక ప్రభుత్వాన్ని అమెరికా సమర్థిస్తున్నందుకు నిరసనగా ఇద్దరు బౌద్ధ విద్యార్థులు నిప్పు తమచేతివ్రేలు నొక్కడానికి కోసివేసి, ఆ రక్తంలో అధ్యక్షుడు జాన్సన్‌కు లేఖలు వ్రాశారు. సైనిక ప్రభుత్వాన్ని బలపరచవలసని వారు శ్రీ జాన్సన్‌ను కోరారు.

అయితే సైగాన్‌లో 10 వేలమంది రోమన్ కాథలిక్ యువకులు దక్షిణ వియత్నాం సైనికమండలిని బలపరుస్తూ పెద్ద యెత్తున నిప్పు ప్రదర్శన జరిపారు. లచారికన్న, కొరియన్లు, ఆస్ట్రేలియన్లు, న్యూజిలాండ్‌వాసులు గొప్పవారని వారు పేర్కొన్నారు.

ఆ

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు

హైదరాబాద్, జూన్ 13 : ఇయ ప్రదేశం అండ్ కంపెనీ, ఉస్మానగంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	—
2. ఎర్ర జొన్నలు	—
3. పచ్చ జొన్నలు	—
4. కందులు	100—118
5. శనగలు	85—90
6. ఎర్రకందులు (చిన్నవి)	78—80
7. పెసలు	95—100
8. పెసరపప్పు	93—99
9. పెసరలు	—
10. శనగలు	122—124
11. తెలకలు	72—74
12. తెల్లనువ్వులు	63—65
13. పత్తి	375—430
14. ఉలవలు	125—170
15. ఆర్డిగడ్డ	27—33
16. గోధుమలు	130—150
17. ఎర్ర గోధుమలు	110—122
18. పుక్క గోధుమలు	120—125
19. జొన్నలు	122—125
20. మక్కలు	220—235
21. ఇతర రకాలు చిన్నవి.	170—183
22. ఇతరరకాలు పెద్దవి	235—245
23. ఆముదాలు	130—133
24. ప్రత్తి గింజలు	70—80
25. పుంచిమూలె	46—46.25
26. పెద్ద కందిపప్పు	114—117
27. చిన్న కంది పప్పు	103—107
28. మినుపప్పు	123—127
29. పెసరపప్పు	133—137
30. శనగపప్పు	
31. పిడికిలిరకపప్పు	120—122
32. అరకపప్పు	
33. ధనియాలు	260—270
34. జీలకర్రలు	140—150

వెండి మార్కెట్

హైదరాబాద్ జూన్ 13 : ఇమ్మడారి శ్రీనివాసులుగారి పంచదర్శ్యు, వెండి బంగారం, పట్టుకుట్టు, సిద్ధి యూండర్ జ్యూలర్, హైదరాబాద్, పోస్టు పెంపరు 43030.

1. వెండి 1 కిలోగ్రాములు. 335.00
2. వెండి 10 గ్రాములు రు. 3.40

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 13 : విజయవాడ కిరాణా అసోసియేషన్ మార్కెటింగ్ డిపార్టుమెంటు 11—6—66 నాడు అందజేసిన ఉత్పత్తి దారులనుండి కొనుగోలుచేయు టోకుధరల (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములకు లేదా 220పౌండ్ల పాములు).

ధాన్యం

వరిబియ్యం	75 కి.	100 కి
విజయవాడ	రు. 35.25	47.00
గుంటూరు	35.25	47.00
ఏలూరు	35.25	47.00
అప్పుడు :		
విజయవాడ	29.25	39.00
జాడేళ్ళ గూడెం	—	—
గుంటూరు	29.25	39.00
ఆముదాలవలస	29.25	39.00
పచ్చిగిన్నె కొబ్బరికాయలు		
జాడేళ్ళ గూడెం	—	—
పప్పులు		
ఆముదాలవలస	32.25	43.00
పొట్టుతీయకుండా		
పెద్దారు	35.25	47.00

మిల్లుబియ్యం

పంబరాలు	100 కి.
విజయవాడ	76.02
గుంటూరు	76.02
అప్పుడు :	
విజయవాడ	63.45
జాడేళ్ళ గూడెం	—
గుంటూరు	63.45
ఆముదాలవలస	63.45
తుపుకిన కొబ్బరికాయలు :	
జాడేళ్ళ గూడెం	—
పప్పులు : నీళ్ళారు	—
గుంటూరు	69.73
పొట్టుతీయకుండా పెద్దారు	76.03

పేరుకనగ

బాగు అ. విజయవాడ	130.95
గుంటూరు	138.50
ఆకోలి	—
విజయ నగరం	151.11
పిడిగ విజయవాడ	201.25
గుంటూరు	206.50
ఆకోలి	—
విజయనగరం	224.00
మాపి : విజయవాడ	454.40
గుంటూరు	445.00
ఆకోలి	—
విజయనగరం	448.88

ఆముదాలు

గుండు : విజయవాడ	78.00
గుంటూరు	—
ఆముదాలవలస	—
చిమటలు : విజయవాడ	91.50
గుంటూరు	—
ఆముదాలవలస	79.00
పెసలు : విజయవాడ	12.00
గుంటూరు	—
ఆముదాలవలస	92.00
ఆముదం : విజయవాడ	126.00

బొగ్గులు

ఆనంతపురం	తెల్లని :	—
గుంటూరు	పచ్చని :	50.10

పెల్లలు

గుంటూరు	మొదటిరకం	—
	మీడియరకం	—
ధుళ్ళారు	మొదటిరకం	—
	మీడియరకం	51.00

జీడిపప్పు

పెద్దపలెం	అతిపెద్దరకం	739.81
	పెద్దరకం	681.81
	లవిడి	655.16
	ముక్కలు	564.50

మిర్చి

గుంటూరు	అ. 2. ఒకటోరకం	—
	అ. 2. రెండో రకం	—
	అ. 2. పల్లరకం	—

నెయ్యి

	కల్తీది	తేనెటి
గుంటూరులో	—	—

కొబ్బరికాయలు

పెద్దుంటికి ధరలు	కొత్తవి	పాతవి
విజయవాడ	300.00	
రాజమండ్రి	250.00	300.00
పాలకొల్లు	270.00	315.00

పసుపు

ధుగిరాలలో	కొమ్ములు	98.75
	కొమ్ములు	107.00
	గుండలు	90.25
ఏలూరు	కొమ్ములు	102.00
	గుండలు	88.00

జనపనార

విజయవాడ	మొదటిరకం	128.80
	రెండవరకం	123.24
	మూడవరకం	12 .57
ఆముదాలవలసలో	మొదటిరకం	115.50
	రెండవరకం	107.00
	మూడవరకం	104.50

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూన్ 13

వెండి కిలోగ్రాం రు.	358 00
వెండి పిల్లరధర 10 గ్రాములకు రు.	3 65

బంగారం (14 కారెట్లు)

10 గ్రాములు	రు 89.00
1 గ్రాము	రు 9.75

వేరుశనగగింజలు

మద్రాసు గిడ్డంగివద్ద పిల్లింగా 100కిలో గ్రాములకు రెడీ రు. 447.00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములకు రు. 167.00

ఆముదం

100 కిలోగ్రాములకు

తిరువళ్ళూరు రు. 340—00

కొబ్బరినూనె

కోచిన్ ఎగ్ ఎక్స్.	రు. 80—00
ఆకోలా	రు. 79—00
కోకా	రు. 79—00

వేరుశనగపిండి

72 కిలోల బస్తా రు. 44—00

రాజధానిలో అనేక వస్తువుల ధరల పెరుగుదల

రూపాయి విలువ తగ్గింపు ప్రభావం: పరిశ్రమలకు అదనపు ఖర్చులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 11.

రూపాయి విలువ తగ్గింపువల్ల ఇంకనే పెరిగిన వస్తువుల ధరలు పెరగవలసిన అవసరం లేదని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ ఈ నాలుగైదు రోజులలోనే రాజధాని నగరంలో అనేక వస్తువుల ధరలు ఇష్టానుసారంగా పెరిగిపోయాయి.

ఇక దిగుమతి కావలసిన ముడి పదార్థాలు, యంత్రపరికరాలు మొదలైన వాటిపై ఆధారపడిన పరిశ్రమలవారు తాము ఉత్పత్తిచేసే వస్తువుల ధరలు పెంచక తప్పదని అంటున్నారు.

రాజధాని నగరంలో వెండి, బంగారాల ధరలతో పాటు తెల్లరాగితం, పట్టీలు, మందులు, ఆభరణాల ఫ్రేములు, వేతి గడియారాల గుళ్ళపట్టీలు, విడిభాగాలు, మధ్యం ధరలు కూడా కొత్త పరుగు రావటానికి పెరిగిపోయాయి. కొబ్బరికాయలు చాలా అనంతపురి ప్రకటిస్తున్నారు.

మేలిమి బంగారం ధర పాటవ తులం రు. 182 నుంచి రు. 210 కి పెరిగింది. వెండి మార్కుగ్రాముల ధర రు. 109 నుంచి రు. 170 కి పెరిగింది. పిల్లకాగితం ధర 15 నుంచి 20 శాతం పెరిగింది. ఇదివరకు నూరు కాగితాలు వెల 90 పైసలు, అవుతుంది 105 పైసలు అవుతుంది. ఇతర ప్రకటన పత్రాల వెలలు పాతవి నుంచి పదిశాతం పెరిగాయి. మధ్యం ధర కూడా ఈ రోజునే లభిస్తుంది అంటారు. వేతిగడియారాలు పెట్టుకొనేందుకు వాడే నికెల్ గొలుసులు, విడిభాగాల ధర 15 నుంచి 20 శాతం వరకూ పెరిగింది.

మందుల దుకాణాలవారు అన్ని మందుల వెలలూ పెంచి వేశారు. మందుల తయారీలో దిగుమతి అయిన వస్తువులు పెంచాయని వీరు అంటున్నారు. ఫ్లేవర్ కనుక ధరలు పెంచక తప్పదని వారు అంటున్నారు. ఫ్లేవర్లు పెంచడంవల్ల కొన్ని అలంకార ద్రవ్యాల ధరలు ఇంకా విపరీతంగా పెరుగుతాయని దుకాణాలవారు అంటున్నారు. ఈ పెంచడంకు వాడే డబ్బాలు దిగుమతి అవుతాయట.

రూపాయి విలువ తగ్గింపు వల్ల ఆంధ్రప్రదేశ్‌లో అన్నిటి కంటే ఇనుపపార పరిశ్రమకు ఎక్కువ దెబ్బ అని అంటున్నారు.

ఫిట్టింగులు, చెల్లివరస జనవరి మిల్లుల లాబాకు శ్రీ టి. ఎస్. ఆర్. శిరోధర్ ఇన్నూ చెప్పారు: ఈ ఏడు మూడు పైన పైరు దెబ్బతిన్నందున దిగుమతులపై ఆధారపడవలసి వుంటుంది. రూపాయి విలువ తగ్గింపు వలన దిగుమతి ధర పెరిగిపోయింది. ఎగుమతులపై అధిక సుంకాలు వేయటం అనేది ఎగుమతి అవకాశం అల్పం కావటంవల్ల ఈ పరిశ్రమను నష్టం. పైగా ఈ పరిశ్రమకు కావలసిన యంత్రాలూ, విడిభాగాలు కూడా ప్రియమవుతాయి.

ఎస్సీ ఆయిల్ కంపెనీ తన కాంట్రాక్టులందరికీ ఫ్లేట్లు, డ్రమ్ములో తయారయే వస్తువుల ధరలు పెరగవచ్చునని, ఈ రుసుం పంపిణీ చేసిన ప్రకటన ఒకటి త్వరలో చేస్తామని తెలియజేసింది.

పరిశ్రమలలోని అలంకారాలు మిల్లు వారు, తమకు కావలసిన కాపర్ ఆయిల్, టర్పెంటైన్ ఆయిల్ కోసం బొంబాయిలోని ఒక కంపెనికి ఆర్డరు ఇచ్చారట. రూపాయి విలువ తగ్గింపు వల్ల కాంట్రాక్టు ఆయిల్ ధర కిలోకి 80 నుంచి 120 రూపాయలకు పెరిగిపోయింది. ఇట్లా కావలసిన వస్తువుల ధరలు పెరిగితే, మిల్లు తయారుచేసే వస్త్రం వెలకూడా విధిగా పెరుగుతుందని అంటున్నారు.

అయితే ప్రభుత్వాధికారులు మాత్రం దిగుమతులు ప్రియమవటంతో ఇంతవరకూ దేశీయ వస్తువులను, యంత్రాలను వాడుకోవాలని, పంపోదిస్తున్న పారిశ్రామికులు వాటిని వాడుకుంటుందీ ఆ రీత్యా స్థానికపరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందనీ అంటున్నారు.

'కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయాలి'

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి ప్రకటన

హైదరాబాద్, జూన్ 13 (శ్రీమతి ఇందిరాగాంధీ వారు కల్పిస్తున్న గం కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని భారతకమ్యూనిస్టుపార్టీ (మిలవాదులు) జాతీయమండలి నిన్న ఇక్కడ ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పొందడానికి అనర్హమైనదని, తద్వారా జాతీయ వ్యవహారాలలో ఉన్నత స్థానాన్ని వ్యవహరించడానికి గల నైతిక, రాజకీయమైన హేతుదాలను కోల్పోయినదని జాతీయ మండలి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

కేంద్రప్రభుత్వం ఇటీవల రూపాయి మారకం విలువను తగ్గించి దేశాన్ని దివాళాతీయటానికి తీసుకొనివచ్చినదని, ప్రజలను, పార్లమెంటును బాహాటంగా వంచించినదని మండలి లో పేర్కొంది.

శ్రీయుతులు ధి. అర్జునుడు, ఎన్. అప్పిరావు, రంగారావు, కె. సూర్యనారాయణ, కె.వి. నాగేశ్వరరావు, నబ్బుబ్ ఖాదర్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

హాస్పిటల్ ఉద్యోగులకు ప్రత్యేక 'పే' కమిషన్

కృష్ణాజిల్లా మహాసభ తీర్మానం

విజయవాడ, జూన్ 13: ప్రభుత్వ హాస్పిటల్ ఉద్యోగులకు ప్రత్యేకంగా పే కమిషన్ ఏర్పాటు చేయాలని, రేడియోగ్రాఫర్లకు రు 25 లు నుండి రు 50ల వరకు రిస్కు అలవెన్సు యివ్వాలని నిన్న యిక్కడ కార్మికుల కార్యాలయంలో జరిగిన కృష్ణాజిల్లా మెడికల్ హెల్త్ అండ్ హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలో తీర్మానింపబడింది. ఈ మహాసభకు మచిలీపట్టణం, గుడివాడ, మాజేరు, తిరువూర ఆసుపత్రుల ప్రతినిధులు హాజరైనారు. శ్రీ భాస్కరరావు సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఈ యూనియన్‌ను ఎ.ఐ.టి.యు.సి.కి అనుబంధ శాఖగా చేర్చాలని, ఆసుపత్రులలోని 4 వ తరగతి ఉద్యోగుల నుండి పోలీసు సిబ్బందిని తీసి రాజకీయ ప్రయోజనాలకు వినియోగించడానికి గల నైతిక, రాజకీయమైన హేతుదాలను కోల్పోయినదని జాతీయ మండలి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

మానవ సంపత్తిరానికి శ్రీయుతులు పేర్ని కృష్ణమూర్తి (అధ్యక్షులు) సికిందర్‌ఖాన్ (ఉపాధ్యక్షులు), కలపాల సీతారామయ్య (ప్రధాన కార్యదర్శి), యం. సాంబశివరావు (కార్యదర్శి), ఎ. ఎస్. ఎస్. శర్మ (కోశాధికారి), ఎ. భాగవాన్ బాబు (అర్గనైజింగ్ కార్యదర్శి) గా ఎన్నికైనారు.

శ్రీయుతులు ధి. అర్జునుడు, ఎన్. అప్పిరావు, రంగారావు, కె. సూర్యనారాయణ, కె.వి. నాగేశ్వరరావు, నబ్బుబ్ ఖాదర్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

తక్కువ లేక లోతైన బావులకు వివిధ రకముల కిర్లోస్కర్ చేతి పంపులు

కిర్లోస్కర్ చేతిపంపులు



కావేరి పంపు

గృహ వాడుకకు, చిన్న కోళ్ళఫారాలకు, తోటలకు మొదలైన వాటికి కిర్లోస్కర్ చేతి పంపులను స్థాపించండి. మీ పెరటిలోగాని తక్కువలోతు లేక లోతైన బావికి అమున, సబర్మతి, కావేరి, గంగ, ఫీటర్లో మీకిష్టమైన ఏ చేతి పంపునైనా ఎన్నుకోండి. పూర్తివివరముల కోసం మీ సమీప వ్యాపారినికి లేదా మాకు వ్రాయండి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి.
కిర్లోస్కర్‌వాడి (సాంగ్లి)

భారత-అమెరికా సంస్థకు వ్యతిరేకంగా ఉద్యమం

ఉపాధ్యాయ, విద్యార్థిసంస్థలకు మితవాద కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 13 : భారత—అమెరికా సంస్థకు వ్యతిరేకంగా ప్రతి రాష్ట్రంలోనూ నిరసనోద్యమాలను నిర్వహించవలసిందనీ, వాటిని జాతీయ స్థాయికి తీసుకువెళ్లవలసిందనీ భారత కమ్యూనిస్టు పార్టీ (మితవాద పక్షం) నిర్వహణలోని ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలకు, యువజన సంఘాలకు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులను విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుతం చక్కడ సమావేశమవుతున్న పార్టీ జాతీయమండలి భారత—అమెరికా సంస్థమీద పార్టీ వైఖరులతో బహిరంగపర్చి అంగీకరిస్తూ "అసంస్థ నమ్మకమైన ఇతరుల కుట్రబట్టందాన్నిరక్షించేదిగా భారత ప్రజలు భావిస్తారని భయపడుతోంది" కలిగిన నిరోధమం లక్ష్యమని పేర్కొంది. భారత—అమెరికా సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను, భారత ప్రభుత్వం దేశంలోని విద్యార్థులను సంప్రదించకుండా ఆమోదించి సంతకాలు పెట్టడం, ఇప్పటికీ ఆ ప్రతిపాదనను అమోదించకపోవటం భారతదేశం అభివృద్ధికోసమనీ, ప్రపంచశాంతికోసమనీ దాన్ని అని కూడా పేర్కొన్నది.

ఇటీవలి కాలంలో అమెరికా ప్రభుత్వం వియత్నాంలో జరిపిన దాడులు, ఆ దేశపు ప్రజలపై అమానుషమై

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. జ్యేష్ఠ బ: ఏకాదశి 1966 సం. జూన్ 14 మంగళవారం తుంగ. ఏకాదశి : తె. 4.20, అశ్విని: పూర్తి, వర్జ్యం : రా. 2.33 మొదలు 4.15 వరకు.

1966 సం. జూన్ 15 బుధవారం బుధ. ద్వాదశి : తె. 4.40, అశ్విని : ఉ. 6.49, వర్జ్యం : సా. 4.48 మొదలు 6.28 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొరులించిన
వరుసల యప్రియము లవి మనంబునకును దా
నొరులంకు నవి పేదుకుటకి
వరాయణము వలను ధర్మపథము:ంతెల్లన్.
(మోదాలచేను.)

శ్రీ పరాభవనామ సం. జ్యేష్ఠ బ॥ ఏకాదశి మంగళవారం

జయంతి షిప్పింగ్ కంపెనీ వ్యవహారం

—:o:—

జయంతి షిప్పింగ్ కంపెనీ యాజమాన్యాన్ని ప్రభుత్వం తీసుకొన్నది. అంతే కాని ఆ కంపెనీని పూర్తిగా తీసుకోలేదు. కంపెనీ తాలూకు యాజమాన్యాన్ని ప్రస్తుతం అనుకొన్న ప్రకారం 5 సంవత్సరాలపాటు ప్రభుత్వం నిర్వహిస్తుంది. అవసరమైతే ఆ తర్వాతకూడా ఇంకో 5ఏండ్ల పాటు ఈ యాజమాన్యాన్ని కొనసాగించగలందులకు వీలుగా కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్నది. అంతేకాని కంపెనీ పేరులోగాని, వాటాల పద్ధతిలో కాని మార్పు ఏమీ చెయ్యడం లేదు.

అంటే జయంతి షిప్పింగ్ కంపెనీని ప్రభుత్వం జాతీయం చేయడం లేదు. జాతీయం చేయడం అనగానే వాటాదార్లకు పరిహారము, అప్పులను భరించడము మొదలైన సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఇట్లా గాక ఈ కంపెనీ తాకట్టును వాకట్టు చేసి ఉన్నట్లయితే అప్పుడు ఈ కంపెనీ ఉనికి అంటూనే లేకుండా పొయ్యే పరిస్థితి ఏర్పడేది. ప్రభుత్వం ఇప్పుడు ఈ రెండు మార్గాలను అనుసరించక కొంత కాలంపాటు ఈ కంపెనీ తాలూకు యాజమాన్యాన్ని చేబట్టి దాని నిర్వహణను చక్కబెట్టి దానిని మళ్ళీ సరియైన పద్ధతిలో పెట్టాలన్న లక్ష్యంతో వ్యవహరిస్తున్నది.

జయంతి షిప్పింగ్ కంపెనీ తక్కువ కంపెనీ కాదు. ఈ కంపెనీకి 22 నౌకలు ఉన్నాయి టన్నేజి 5 లక్షలదాకా ఉంది ఈ కంపెనీ ఇట్లా త్వరిత గతిని పైకి రావడానికి ప్రభుత్వం కూడా తోడ్పడింది అప్పు ఇచ్చింది. ఇంత బలుకుబడి, ఇన్ని నౌకలు ఉండికూడా ఈ కంపెనీ ఆర్థికంగా నానా అపస్థలకు లోనుకావలసి వచ్చింది అంటే ఎవరికన్నా ఆశ్చర్యం వేస్తుంది ఒకవిధంగా చూస్తే ఈ కంపెనీ వ్యవహారాలను ఎల్లకాలం ప్రభుత్వం చూసీ చూడనట్లు ఊరుకోవడం, ఈ కంపెనీతో పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని కొంటరికి దగ్గర సంబంధాలు ఉండటము, అనుబంధాలవలన ఏవో ప్రయోజనాలను వారు పొందగలుగుతూ ఉండటము—మొదలైన వాని వలన కూడా ఈ కంపెనీ యాజమాన్యం సరిగ్గా నడిపక దోవ తప్పడానికి కారణం ఏర్పడిందేమో అని జనం అనుకోడానికి ఆస్కారం ఏర్పడిపోయింది కొందరు ఇది పెద్ద జీతాలు ఇవ్వడానికి ఏర్పడిన కంపెనీ అని కూడా అనుకొంటూ వచ్చారు

ఏది ఎట్లా ఉన్నా ఈ కంపెనీ వ్యవహారాలను గురించి పార్లమెంటులోను, బయట కూడా బ్రహ్మాండమైన విమర్శలు జరిగాయి. ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని కూడా నియమించింది జరిగింది ఆ సంఘం విచారణ ఇంకా పూర్తికాలేదు. ఈ కంపెనీ వ్యవహారాలను గురించి పూర్వం పత్రికలలో వచ్చిన వార్తలవల్లనే గాక, ప్రభుత్వం జారీచేసిన అర్జీనెన్సు వలనకూడా ఈ కంపెనీ తీర్పవలసిన అప్పులు ఎక్కువగా ఉన్నట్లు పిడతం అవుతున్నది. ఈ అప్పులను తీర్పడానికి గాను, కంపెనీ పరిస్థితులను చక్కదిద్దుకోడానికి గాను కొన్ని ఈ కంపెనీ తాలూకు నౌకలను అమ్మడానికి అనుమతించవలసిందిగా డాక్టర్ తేజ ప్రభుత్వానికి ప్రతిపాదించి ఉన్నారు కాని అందుకు ప్రభుత్వం అంగీకరించలేదు అనుమతించకపోవడానికి కారణం ఉంది డాక్టర్ తేజ ఈ నౌకలను విదేశాలవారికి అమ్మతామన్నారట అందుకు గనుక అంగీకరిస్తే దేశానికి ఉన్న వాణిజ్య నౌకల సంఖ్య తగ్గిపోతుంది. దేశంలో వాణిజ్య నౌకలసంఖ్యను అధికంచేసి అర్జనను పెంపొందించుకొని విదేశీ ద్రవ్యాన్ని పొదుపు చేసుకొనవలసి ఉన్న పరిస్థితిలో ఏ ప్రభుత్వమున్నూ అటువంటి ప్రతిపాదనను అమోదించజాలదు.

ఇప్పుడు ప్రభుత్వం జయంతి షిప్పింగ్ కంపెనీ యాజమాన్యాన్ని "షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" వారికి అప్పగించింది. వారే మేనేజింగ్ ఏజంట్లుగా పనిచేస్తారు. ఈ కంపెనీ తాలూకు వ్యవహారాలన్నింటినీ చూస్తారు. ఇప్పుడు ఈ కంపెనీ తాలూకు వ్యవహారాలను ఏకశీలన చేసి ఈ కంపెనీ అప్పు లేమిటో, అస్తు లేమిటో స్పష్టంగా తెలుసుకోగల వీలు ప్రభుత్వానికి ఏర్పడుతున్నది.

ప్రభుత్వం ఇప్పుడు ఈ కంపెనీ యాజమాన్యాన్ని తీసుకొన్నది గనుక ఆ కంపెనీ తాలూకు ఆస్థి అప్పులు మదింపు సంగతిని గూర్చే గాక ఇంచుమించు జరిగిన అవకతవకలు ఏమిటో కూడా పూర్తిగా తెలుసుకోవలసి ఉంటుంది ఈ కంపెనీ యాజమాన్యం సరిగ్గా లేనందువల్లనే, కంపెనీ ఆర్థిక పరిస్థితి ఇట్లా చిక్కులకు లోనుకావలసి వచ్చిందనని అన్నవారు కూడా ఉన్నారు యాజమాన్యం సరిగ్గా నడవని పక్షానికి ఈ కంపెనీ గొప్ప ఉదాహరణమని కూడా అంటున్నారు తక్కువ పెట్టుబడితో పెద్ద కంపెనీలను నడిపడానికి పూనుకోవడం వల్ల ఆ కంపెనీలు ఎటువంటి క్లిష్ట పరిస్థితులలో పడతాయన్నది కూడా ఇప్పటి పరిశీలన జరుపవలసిన అవసరం ఉంది అంతే గాని ఇప్పుడు జయంతి షిప్పింగ్ వ్యవహారాలు ఈ రకమైన అధ్వాన్నపు స్థితికి అయిన అయా కారణాలు ఎవరో గూర్చే కాని, ఈ అధ్వాన్నపు స్థితి ఏర్పడ్డానికి కారకులు ఎవరో కూడా ప్రభుత్వంవారు ఎరిశీలించడం అవసరం.

సింహావలోకనం

మద్రాసులో కాంగ్రెస్ కడగండ్లు

చీకటి పడ్డాక మద్రాసు రాష్ట్రంలో అలా కారులో తిరిగి రావటం కన్నుల పండువగా వుంటుంది. ఇది మరొక రాష్ట్రంలో తిరిగి రావటంలా వుండదు రాత్రి పూట తమిళ నాడులోని గ్రామసీమ అంతటా మినుకు మినుకుమనే విద్యుద్దీపాలు చుక్కలు చుక్కలుగా పెదజల్ల బడి వుంటాయి. భారతదేశంలో మరెక్కడా కూడా గ్రామాలలో విద్యుద్ధక్తి సౌకర్యం ఇంత ఎక్కువగా లేదు ఈ విధ్యుద్దీపాలలో ప్రతి ఒక్కటి సాధారణంగా విద్యుత్ ఎంపుతో పనిచేసే ఇరిగేషన్ బావికి గుర్తు.

గ్రామాలలో విద్యుచ్ఛక్తిని ప్రవేశ పెట్టడంలో మద్రాసురాష్ట్రం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించింది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో రుద్రాసు రాష్ట్రంలోని మొత్తం 43,000 గ్రామాలలో ఒక్క వెయ్యి గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యం వుండేది. నేడు నాల్గింట మూడు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది. త్వరలో ఏడువందలట ఏడుగ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదు. మద్రాసురాష్ట్రం ఈ విషయంలో ఎంత అభివృద్ధిని సాధించిందో మరొకవిధంగా కూడా తెలుసుకోవచ్చును. భారతదేశంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలున్న గ్రామాలన్నిటిలో సగం మద్రాసు రాష్ట్రంలోనే వున్నాయి.

రాత్రిపూట మద్రాసురాష్ట్రాన్ని చుట్టి వస్తే విద్యుచ్ఛక్తి గ్రామాలకు ఎంతగా విస్తరింపబడిందో తెలుస్తుంది. అలానే పగటిపూట మద్రాసురాష్ట్రాన్ని చుట్టివస్తే అక్కడ పరిశ్రమలు త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నట్లు తెలుసుకుని ఎంతైనా సంతోషపడగలం. భారీ పరిశ్రమలకన్నా ముఖ్యమైన సాధ్యరకం పరిశ్రమలు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వరంగం, ప్రయివేటు రంగాలలో ఏనిమిదివేల సంఖ్యలో ఉన్నాయి. ఇవన్నీ గడచిన దశాబ్దకాలంలో స్థాపితమైనవే.

పారిశ్రామికవేత్తగా మారిన ఒక ప్రముఖ హోదా ఉద్యోగి ఒకసారి యిలా అన్నారు: "భారతదేశమంతటా పరిపాలనా సౌకర్యం క్షీణించింది. కాని ఈక్షీణించటం అంతా రాష్ట్రాలకన్నా మద్రాసురాష్ట్రంలో చాలా తక్కువ." ఆయన చేసిన ఎనిమిదవ ఇక్కడ వెంటనే అమోదించవలసిందే. మిగతా రాష్ట్రాలకన్నా మద్రాసురాష్ట్రానికుండే పరిపాలన బాగుండడం, రాష్ట్రంలో ఆహార ధాన్యాల మిగులు ఇవి రెండూ చేరి రాష్ట్రంలో ఆహార పరిస్థితిని మొత్తంమీద అదుపులో ఉంచగలుగుతున్నాయని చెప్పుకోవచ్చును.

మద్రాసు మంత్రివర్గంలో నున్నగా, బరువు తక్కువగా వుండేవారు పలువురు ఉన్నప్పటికీ ఈ మంత్రివర్గానికి కాంగ్రెసు ప్రభుత్వాలు పెక్కింటికన్నా ఎక్కువ పరువు ప్రతిష్ఠ లు వున్నాయి. దీనికి కారణం ఏమిటంటే మిగతా మంత్రివర్గాలమాదిరిగా కాకుండా మద్రాసు మంత్రివర్గం కలసికట్టుగా పని చేస్తుంది.

కాంగ్రెసుకు అనుకూలమైన అంశాల జాబితాలోకి వీటిని చేర్చగలం. కాని ఇన్ని ఒక ముఖ్యమైన అంశం ముందు పేలవంగా తయారవుతాయి. అది కాంగ్రెసు పార్టీకివున్న అతి ముఖ్యమైన ఆస్తి, శ్రీ కామరాజ మద్రాసు నుండి చూస్తే కాంగ్రెసు అధ్యక్షుని ప్రతిబింబం న్యూఢిల్లీనుండి కనబడినంత దోషరహితంగా కనబడదు. శ్రీ కామరాజయొక్క దాక్షిణ్యంలేని పద్ధతులు, చర్మాన్ని ఒలిచేటటువంటి స్వభావం రాజధానిలోని ఆయన సహచరులకన్న మద్రాసులోని రాజకీయ వేత్తలను బాగా వేధిస్తాయి. కాని ఒకసత్యాన్ని చెప్పుకోవాలి. మద్రాసు ప్రజాజీవనంపై శ్రీ కామరాజయొక్క ప్రభావం విపరీతంగా వున్నది. ఆయన ఏమాట అంటే అమాట ఇంచుమించు అక్షరాలా జరిగి తీరుతుంది. కాంగ్రెసుపార్టీ యంత్రాంగంపై ఆయనకున్న పట్టును ఎవరూ తప్పించలేరు. రాజకీయ రంగంలో ఆయనకున్న చాతుర్యాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. తమిళ ప్రజానీకం మధ్య ఆయనకున్న పలుకుబడి సాటిలేనిది. అతి సామాన్య కుటుంబంనుండి వచ్చిన ఆయన పుట్టు పూర్వోత్తరాలు, నిస్వార్థసేవ, ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఇన్నీ శ్రీ కామరాజును బ్రహ్మాండమైన శక్తికల నాయకుడిగా చేస్తున్నాయి. తమిళనాయకుల్లో శ్రేష్ఠుడు జాతీయ నాయకత్వంలో ఒక కీలకస్థానాన్ని ఆక్రమించుకుని ఉండటం ఆయన ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తున్నది.

• • •

ఈ పరిస్థితులలో మద్రాసులో కాంగ్రెసు ఎదురా నడగట్టలేని స్థానంలో వున్నదని అనుకోవచ్చును. కాని నిజ పరిస్థితి అలాలేదు. రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీకి ప్రతిపక్షాలన్నీ చేరి గొప్ప ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్నాయి. ఈ ప్రతిపక్షాలలో ప్రధానమైనది ద్రావిడ మున్నేట్ర కజగం (డి. ఎం. కె.) అంటే ప్రతిపక్షాలు కాంగ్రెసును లభికారంనుండి దించివేయగలవని ఎదురుచూస్తేఎట్టకు అది ఇప్పటికే జరిగే విషయంకాదు. కాని డి. ఎం. కె. నాయకత్వం వహించిన ప్రతిపక్షాలు ప్రస్తుతం కాంగ్రెసుకువున్న మెజారిటీని తగ్గించి వేయగలితే ఆశ్చర్యపడనవసరం లేదు. కాంగ్రెసు బలాన్ని బాగా తగ్గించి వేయగలగితే, పలువురు అవిధంగా జరుగుతుందని అనుకుంటున్నారు—దానిని కాంగ్రెసు పార్టీకి నైతికమైన పోటుమీగా పరిగణించవలసి వుంటుంది.

ధరలు, వస్తువుల విలువలు పెరిగిపోతూ వస్తున్నాయి. ఇందుమూలంగా ప్రజలలోనంతృప్తి విస్తృతంగా వ్యాపించివున్నది. గ్రామాలలో కాంగ్రెసు బాగా లోతుకు వ్రేళ్ళు తన్నుకుని వున్నది. రైతులకు కాంగ్రెసు విధానాలు, కార్యక్రమాలు నత్వరితలను చేస్తాయి. అంతేకాక గ్రామాలలో కూడా అసంతృప్తి పెరుగుతున్నది. లవర ధాన్యాలకు కరణ ప్రజలకు ఎంతమాత్రం లభ్యంకావు. మద్రాసు రాష్ట్రంలో కొట్టవచ్చినట్టు కన్పడుతున్న విషయం ఒకటి ఉన్నది. అది యువకులకు, మేధావులకు కాంగ్రెసు పార్టీపట్ల ద్వేషాన్ని కల్గించటం. ఈ పరిస్థితి దోహదం అయినట్టి అంశాలు: చదువుకున్న వారి నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నది. ధరల పెరుగుదలవల్ల ఉద్యోగ, మధ్య తరగతి కుటుంబాలు అందరికన్నా ఎక్కువగా బాధ పడుతున్నారు. మేధావులను తమ వైపుకు తిప్పుకోవటానికి ప్రయత్నించాలని కాంగ్రెసు కొంత ఆలస్యంగానైనా శ్రీ టి. టి. కృష్ణమాచారిని కోసింది. అందువల్ల నున్న వేదనల తరాత కొన్నిరోజులక్రితం కాంగ్రెసు మద్రాసులో ఉద్యోగ ఖిరాన్ని నిర్వహించింది.

అన్నిటికి మించి మద్రాసు రాష్ట్రంలో మొత్తంమీద సూర్యుడు కాంక్షిస్తున్నాడంటే దానిని తెలివిగా అర్థం చేసుకోవచ్చును. కన్నులకు విరగబిట్టు కోలిపే అధికార స్థానాలను కాంగ్రెసువాదులలోని ఒకే జట్టు దీక్షకాలం

శ్రీ ఇంద్రమల్ హోత్రా

లక్రమించుకుని వుంది. ఈ పరిస్థితిని మద్రాసు రాష్ట్రానికి చెందిన వ్యాఖ్యాత ఒకరు యిలా విమర్శిస్తున్నారు: "లోరీలు పదమూడు సంవత్సరాలపాటు నిరాటంకంగా పరిపాలించిన అనంతరం బ్రిటిష్ వోటర్లు ఏ దోరణిలో ఉన్నారో ఆ దోరణిలోనే తన రాష్ట్రంలోని వోటర్లు పడిఉన్నారని ఆయన అన్నారు. పెక్కు ఇతర రాష్ట్రాలకు భిన్నంగా మద్రాసు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడటానికి డి. ఎం. కె. సుసిద్ధమైన మరక్షణమైన కేంద్రాన్ని కల్పిస్తున్నది. ఈ పార్టీ తగినంత బలంగా వున్నది. కమ్యూనిస్టులను భావించినట్టుగా దీనిని ఎవరూ ప్రమాదకరమైనదని భావించటం లేదు. స్వతంత్రపార్టీ మాదిరిగా ఇది పూర్వ కాపు పద్ధతులను పట్టుకుని వ్రేళ్ళాడటం లేదు. ప్రస్తుతం మద్రాసులో కనబడుతున్న దోరణినిబట్టి చూస్తే అధికారానికి రావలానికి డి. ఎం. కె. చక్కగా అతికినట్లు కనబడుతున్నది.

ఇదివరలో డి. ఎం. కె. , కమ్యూనిస్టులు ఒకరితో ఒకరు కలబడకుండా సమిష్టిగా పనిచేసి ఉన్నట్లయితే డి. ఎం. కె. కు ఇంకా ఎక్కువ స్థానాలు లభించి ఉండేవి. ఈ సారి ప్రతిపక్షాలపోట్లు చెల్లా చెదురు కాకుండా చూడటానికి డి. ఎం. కె. అతృత పడుతున్నది. కమ్యూనిస్టులకు —కమ్యూనిస్టులంటే నిజానికి అతివాద కమ్యూనిస్టు పార్టి అనే అర్థం— డి. ఎం. కె. కు అండగా నిలబడటానికి వారి కారణాలు వారికున్నాయి.

మాక్సిమంగా చెప్పుకోవాలంటే, కాంగ్రెసు వ్యతిరేకులైన తమిళ ప్రజానీకంలో అనేకులు డి. ఎం. కె. ను ఆదరిస్తున్నారు కాబట్టి ఆ పార్టీ అధికారంలోకి తీసుకురావటం ఉత్సవం అని శ్రీ పి. రామమూర్తి, ఆయన కామ్రేడ్‌లు భావిస్తున్నారు. ఇలా జరిగితే డి. ఎం. కె. గట్టి మార్పులు చేసే తన కార్యక్రమాన్ని తప్పకుండా అమలు చేయవలసి ఉంటుంది లేదా డి. ఎం. కె. పరువు పోగొట్టుకుంటుంది.

• • •

డి. ఎం. కె. నాయకత్వంలో ప్రతిపక్షాలు సిద్ధాంతాలను లక్ష్యపెట్టకుండా ఒకటిగా చేరటం కాంగ్రెసు వారి దిమ్మరులకు గురి అవుతుందనటంలో సందేహంలేదు. నిజానికి పరిస్థితి చాలా లస్తవ్యస్తంగా వున్నది. కాంగ్రెసు పార్టీలో లనత్రైన సామ్యవాదులెవరో వారిని మాత్రమేవుంచాలని, మిగతావారిని పార్టీనుంచి విక్రమించి చేయాలని, అటువంటి పక్షంలో తాను కాంగ్రెసు పార్టీని ప్రతిఘటించటం మానుకుంటానని శ్రీలన్నాదురై అంటున్నారు. కాంగ్రెసు ప్రమాదకరమైన సామ్యవాదులన్నవన్నిటి విడనాడితే తాను స్వతంత్రపార్టీని రద్దు చేస్తానని శ్రీ రాజగోపాలాచారి అంటున్నారు. బహిరంగా చేసిన ఈ రెండింటికి అతివాద కమ్యూనిస్టులు, ఆ పైన కడలో తారట్లాడుతున్న ముస్లిం లీగ్‌వాదు మద్దతు లున్నట్లున్నాయి. కాంగ్రెసు గుటంతో ప్రతిపక్షాలతో చేసుకున్న ఎన్నిక ఒప్పందాల చరిత్ర ఎంత శోచనీయంగా వున్నదంటే కాంగ్రెసు డి. ఎం. కె. ను విమర్శిస్తే వోటర్లు దానిని తీవ్రంగా ఎట్టించుకుంటారా అనేది సందేహాస్పదమే.

గడచిన రెండేళ్ల నుండి మద్రాసు కాంగ్రెసులో పాలనాధికారం కల పార్టీగా డి. ఎం. కె. చేసిన పని ఏమీ బాగుండలేదు. ఈ విషయం ఎత్తకుండా కాంగ్రెసు పూరికే వదిలిపెట్టడు. కాని డి. ఎం. కె. రాష్ట్రప్రభుత్వం కావాలని కీడు చేసే ఉద్దేశంతో కాంగ్రెసువారుకు సహకరించటం లేదని సమాధానం చెబుతున్నది.

ఇందులో ఒక చిత్రం వున్నది. డి. ఎం. కె. లను ప్రస్తుత అసాధారణ స్థానానికి ఎలా వచ్చిందంటే దేశంలోని ఈ ప్రాంతం ప్రజలలో వున్న రెండు బలమైన పుద్రేకాలను మొదట రెచ్చగొట్టి తర్వాత పెళ్లిగా వాటిని పిల్ల ద్రోలింది. బ్రాహ్మణుల ఎత్తు స్థలికేతు మొదటిది. తమిళులు భాషతేజం నుండి పడి పోవాలన్నది రెండవది. బ్రాహ్మణులకు వ్యతిరేకంగాను, తమిళనాడు విభజన కొరకు పుద్యమాన్ని ప్రారంభించినది శ్రీ ఈ. వి. రామస్వామి నాయకర్ నాయకత్వంలోని ద్రవిడ కజగం అనే విషయాన్ని తెలుసుకోవటం కూడా పాలాన్ని కలగిస్తుంది. శ్రీ నాయకర్ 'పెరియార్'గా ప్రఖ్యాతులు. డి.ఎం. కె. ఈ పార్టీ నుండి పడిపోయింది. అందుకు పలువురకు వ్యక్తిగత కారణాలే గని వేరేలు. చిట్టచివరకు డి. ఎం. కె. లాను ఏ పార్టీలో నుంచి వచ్చిందో ఆ పార్టీ స్థానాన్ని లక్రమించుకున్నది. ఇందుకు శ్రీ అన్నాదురై, తదితర డి. ఎం. కె. నాయకుల రాజకీయ నైపుణ్యం సిద్ధంగా వుండటమే ముఖ్యంగా కారణం.

దేశం నుండి ఏ ప్రాంతం వేరుపోకుండా ప్రభుత్వం రాజ్యాంగం (16 వ) సవరణ చట్టాన్ని ప్రవేశ పెట్టబడినట్లు డి. ఎం. కె. నాయకులు తమ సభజన కోర్కెకు స్వస్తి చెప్పారు: నది వారి రాజకీయ నైపుణ్యానికి తార్కాణం. ప్రాంతీయ స్వయప్రతి ఎక్కువ చేస్తామని అస్పష్టంగా మాట్లాడటం, భాషా సమస్య, తమిళ పదాలు వాక్యాలన్నీ ప్రజల ఆదరణను నిలబెట్టుకోవటానికి చాలవనితెలుసుకుని డి. ఎం. కె. సంతోషంతో కూడిన లాభాన్ని పొందింది.

ఇప్పటికి—ఇంతకన్నా బాగాముందుగానే—బ్రాహ్మణులపట్ల వ్యతిరేకత ప్రచారం చేయబడుతూ పోయింది. చరిత్ర యొక్క పేరం పూర్తి వృత్తాన్ని చుట్టింది. ప్రభుత్వ పుద్యోగాల విషయంలో, పాఠశాలలు, కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థల్లో సీట్లు లుచ్చే విషయంలో బ్రాహ్మణులు త్రిదివరలో బ్రాహ్మణేతరుల పట్ల చూపిన వివక్షతను ఇప్పుడు రుచి చూస్తున్నారు.

ఇది యిలా వుంటే మద్రాసు రంగంలో బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులను విడదీసే పద్ధతి ఇంకా పోలేదు. ఇప్పుడు మద్రాసుమంత్రివర్గంలో వున్న ఒకే ఒక బ్రాహ్మణ మంత్రి శ్రీ ఎస్. వెంకటరామన్. ఆయన రాష్ట్రంలోని అత్యంత సమర్థవంతుడైన మంత్రి అని అంతా అనుకున్నారు. అప్పే ఎన్నికల్లో ఆయన పార్లమెంటుకు, అసెంబ్లీకి వెళ్లిపోతున్నారనే విషయాన్ని ఇక్కడ చెప్పుకోవాలి. ఆయనకు మద్రాసులో ఎటువంటి భవిష్యత్తు లేదు. బ్రాహ్మణుడు మద్రాసు ముఖ్యమంత్రి కావటం కన్నా ప్రీగోసు అనేరికా అధ్యక్షుడు కావటం తేలికగా కనిపిస్తుంది.

శ్రీ రాజగోపాలాచారి సహాయాన్ని సంపాదించటం డి. ఎం. కె. కు ఎంత అత్యవసరమో ఈ విషయం తనంతట తానను విదితమైనట్లుంది. శ్రీ రాజగోపాలాచారి డి. ఎం. కె.కు ఎన్నో బ్రాహ్మణ వోట్లను తెచ్చి పెడతారన్న విషయం కన్నా ముఖ్యమైనది ఒకటి వున్నది. అది ఆయన గతంలో చెడ్డ పేరు తెచ్చుకున్న సంస్థకు ఎంత గౌరవాన్ని తెచ్చి పెడతారా అన్న విషయం. తన ప్రధాన శత్రువు శ్రీ కామరాజును క్రిందికి దించటానికి ఆయన వుపయోగించుకోగల ఒకే ఒక సాధనం డి. ఎం. కె. అందుకు ఆయన డి. ఎం. కె. కు సహాయపడటాని ఎంతో కుతూహలాన్ని చూపిస్తున్నారు. శ్రీ కామరాజు, శ్రీ రాజగోపాలాచారి మధ్య కనీసం 30 సంవత్సరాల నుండైనా గాడమైన శత్రుత్వం వున్నది. ఈ శత్రుత్వం మద్రాసు రాజకీయాలలో పెద్ద చలన శక్తిగా వుంటున్నది. మద్రాసు రాష్ట్రంలో పని చేస్తున్న వ్యక్తిగత ద్వేషం ఇది ఒక్కటి మాత్రమే కాదు. డి. కె. స్థాపకుడు పెరియార్ ద్వేషాలు కూడా మద్రాసు రాజకీయాలలో పని చేస్తున్నాయి.

ఒకానొకప్పుడు పెరియార్ శ్రీ రాజగోపాలాచారికి, శ్రీ అన్నాదురై పెరియార్‌కు సన్నిహితులుగా వుండేవారు. కాని నేడు పెరియార్ వీరిద్దరిని ద్వేషిస్తున్నారు. ఆయన ఇప్పుడు శ్రీ కామరాజును బహిరంగంగా సమర్థిస్తున్నారు.

మద్రాసు రాజకీయాల్లో ప్రేమించటం, ద్వేషించటం అనే సంబంధాలు ఎంత గజిబిజిగా వుంటాయో చూపించటానికి ఒక వుదాహరణను పేర్కొనాలి. పెరియార్ శ్రీ కామరాజును సమర్థిస్తున్నప్పటికీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలాన్ని అచ్చులోకి ఎక్కించలేక పటువంటి పూటు పదాలతో తిట్టి పోస్తున్నారు. అందుకు కారణం యిది : శ్రీ భక్తవత్సలం పాలనలో ఒక బ్రాహ్మణుడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి, పరలోక బ్రాహ్మణుడు ప్రధానకార్యదర్శి పదవికి వచ్చారు.

ఇటు కమ్యూనిస్టులతో ఎన్నికల ఒప్పందాన్ని చేసుకోవాలని డి. ఎం. కె. ఆతృత పడుతున్న దన్నా మనం అర్థం చేసుకోగలం. మద్రాసు శాసనసభలో 200 స్థానాలు వున్నాయి. 1957 లో జరిగిన ఎన్నికల్లో డి. ఎం. కె. వీటిలో పదిహేను స్థానాలను మాత్రం సంపాదించుకోగలిగింది. క్రిందటి ఎన్నికల్లో శ్రీ కామరాజు అ పదిహేను మంది శాసనసభ్యులు నిలబడ్డ నియోజకవర్గాల మీద దృష్టిని కేంద్రీకరించి వారిలో 14 మంది వెళ్లకుండా చేసినప్పటికీ డి. ఎం. కె. తన స్థానాలు యాభైకి పెంచుకోగలిగింది.

• • •

వచ్చే ఎన్నికలలో భాషాసమస్య విశేషమైన ప్రాధాన్యతను వహిస్తుంది. ఈ సమస్య ప్రతిపక్షాల వారి ఎన్నికల ప్రచారానికి పురోలక పునరుజ్జీవం అవుతుంది. భాషా సమస్యపై జరిగిన లంచోవ, తత్ఫలితంగా పోలీసుల ఆణచివేత—వీటిని ప్రధానంగా అనుభవించిన విద్యార్థులలో కొందరు వచ్చే ఎన్నికలలో డి. ఎం. కె. అభ్యర్థులుగా నిలబడవచ్చును. వారి విజయం తథ్యమని భావించవచ్చును. ఎందుకంటే డి. ఎం. కె. 1965 జనవరిలో భాషాసమస్యపై రేగిన విద్వేషాలను తిరిగి మొలకెత్తించటానికివాటిని రాజకీయ పోయటానికి ప్రయత్నించటం సహజమైన విషయమే కాని అదేమీ ఎంత మాత్రం కాదు. అయితే ఈ విషయంలో డి. ఎం. కె. వెళ్లగలుగుతుందా, వెళ్లదా అనే విషయం ఎన్నికలలోగా కేంద్రం భాషా సమస్యపై చర్య తీసుకుంటుందా, లేదా అనే విషయంపై ఆధారపడి వుంటుంది. ఉదాహరణకు ఉర్దూ సమస్యను ఇప్పటికి సమర్థించిన కొందరు ఇప్పుడు పోటీ అయినట్లు చేయటం జరిగితే అది ఆశ్చర్యం అవుతుంది. ఎన్నికలలోగా ఈ విభజన ఆమోదించటం జరగకపోతే మద్రాసులో కాంగ్రెసు పని కష్టమైపోతుంది. ఎలాగూ తన బల్లు ఆధారంపడి, భాషకు సంబంధించిన ప్రమేయత ఏర్పాటు కొనసాగితే భాషాసమస్యపై కాంగ్రెసు ప్రయోజనాలు ఎక్కువ పోట్లాడ సంపాదించుకోలేరు.

ఇది ఎలా వున్నప్పటికీ హిందీ విషయంలో తమిళనాడు ప్రజల మనోభావాలు ఎంత తీవ్రంగా వున్నాయో కళ్ళతో చూస్తేనే కాని చెబితే సమ్మదేం. దక్షిణ ప్రాంతంలోని ఇతర రాష్ట్రాలలో కూడా మద్రాసులో పుట్టిన పంటి పరిస్థితి లేదు. అత్యంత దూరంలో వున్న భవిష్యత్తులో కూడా చిట్టచివరకు హిందీని భారత సమాఖ్య యొక్క ఏకైక అధికార భాషగా స్వీకరించే పరిస్థితిని ఎదుర్కోవటానికి తమిళ నాయకులు సిద్ధంగా లేనట్టు కనబడుతున్నది. ఆంగ్లేషు, హిందీ శాశ్వతంగా వుపయోగించబడాలని మద్రాసు కోరుతున్నట్టు తోస్తున్నది. ఈ అంశం హిందీ మాట్లాడే ప్రాంతాలలో క్షీణమైన సంచలనాన్ని కల్గించి తీరుతుంది. కాని మద్రాసులో ప్రజాభిప్రాయానికి వారుకులైనవారు దీంతో తమకు సంబంధంలేనిది భావిస్తున్నట్టుగా కనబడుతున్నారు.

దీనికంతకు ఒక చిన్నమాట వ్రాయవలసి వస్తే చెప్పవలసిన ప్రస్తుత పరిస్థితులు కనుచూపు మేరలోని పరిస్థితులలో మాత్రమే సమస్యగా కనిపిస్తాయి. అని కొనే పరిస్థితి ఏర్పడినా ఎ. భ్యంగా పరిస్థితి పుద్రేకపూరితంగా తయారైతే అదంతా తలక్రిందులు అవుతుంది. ఉదాహరణకు రూపాయి మారకం విలువ తగ్గించటం తీసుకోవచ్చును గడచిన వారంలో ఈ చర్య పట్ల ప్రజలు వెలిబుచ్చిన అభిప్రాయాలను బట్టి చూస్తే ఎన్నికల ముందు ఇటువంటి నిర్ణయాన్ని తీసుకోవటంవల్ల రాజకీయమైన పుపద్రవం సంభవించవచ్చునని అనిపిస్తున్నది. రూపాయి మారకం విలువను తగ్గించటం పట్ల మద్రాసులో ప్రజల అనాదరణ విపరీతంగా వున్నది. ధరలు పెరిగిపోవచ్చునని పలువురు సహజంగానే ఆందోళన పడుతున్నారు. కాని ప్రపంచబ్యాంకు, అమెరికా తెల్పిన పరిష్కారాలకు లొంగి రూపాయిని బలి పెట్టడం జరిగిందని విమర్శించటం కూడా ఇంత విస్తృతంగాను వున్నది.

—'స్టేట్స్‌మన్' సౌజన్యంతో

—:o:—

ఉస్మానియా లింగ్విస్టిక్స్

డిప్లొమా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 13 : ఉస్మానియా విశ్వ విద్యాలయం 1966 ఏప్రిల్‌లో లింగ్విస్టిక్స్‌లో నిర్వహించిన పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా పరీక్షలలో దిగువ నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులయ్యారు.

మొదటి తరగతి (ప్రతిభ క్రమాన్నిబట్టి)
3—బి. రామరాజ
11—శ్యామ్‌నారాయన్ ఖండేల్‌వాల్
రెండవ తరగతి:
2, 5, 10, 12, 13.

లేఖలు

చేనేత సంఘాలకు రిబేటు తెప్పించటంలో జాప్యం

అయ్యా,

చేనేత సహకార సంఘాలకు సంవత్సరము పై కాలమునుండి కావలసిన రిబేటు రాక పోవటంవల్ల గుంటూరుజిల్లాలో వున్న ప్రతి మిక సంఘాన్ని పెట్టుబడి

భారతదేశంలో అర్జెంటీనా రాయబారిగా నియమింపబడిన శ్రీదాన్ అడాల్ఫో ఆల్బర్టో బ్రాస్టీ ఈనెల 7 వ తేదిన రాష్ట్రపతి భవనంలో తమ అధికార పత్రాలు సమర్పించారు.

ఆర్థికవ్యవస్థలోని వక్రధోరణులను సరిదిద్దేందుకే రూపాయి విలువ తగ్గింపు

విదేశీఒత్తిడి లేదని ప్రధానమంత్రి పునరుద్ఘాటన: ధరల అదుపుకై ఎక్కువగా చౌకదుకాణాల స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 12: భారత ఆర్థికవ్యవస్థలో ప్రవేశించిన వక్ర ధోరణులను తొలగించి సరిదిద్దటానికే రూపాయి విలువ తగ్గింపు అవకాశం కల్పిస్తుందని ప్రధాని ఇందిరాగాంధీ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు. అంతిమాత్రాన రూపాయి విలువ తగ్గింపు అనేది ఇంద్రజాలంవలె పనిచేస్తుందని భావించరాదని ఆమె అన్నారు.

"ప్రజలతో ముఖా ముఖి" అనే ప్రసంగ పరంపరలో రెండవ ప్రసారం సందర్భంగా ఆకాశవాణిలో నేటిరాత్రి ప్రసంగిస్తూ, రూపాయి విలువ తగ్గింపు విషయంలో భారత ప్రభుత్వం విదేశీ ఒత్తిడివల్ల నిర్ణయం గైకొనలేదని ప్రధాని స్పష్టీకరించారు. ఈ నిర్ణయం అంతా సులువైనది కాదని, ఎంతో అత్యుతతతో సునిశిత పరిశీలనానంతరమే ఈ నిర్ణయం గైకొనటం జరిగిందనీ ఆమె వివరించారు.

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత పరిస్థితి, దాని మెరుగుపరచుకొనికి, ఎగుమతులను పెంపొందించటానికి, ప్రభుత్వం స్వీకరించిన చర్యలను ప్రధాని వివరంగా వర్ణించారు. ప్రధాన చికిత్సనంటే ఈ చర్యల ఫలితం చేకూరటమే. ఆర్థిక వ్యవస్థకు సస్థిత చేకూర్చటానికి మరింత తీవ్రమైన చికిత్స అవసరమైనదే" అని ప్రధాని అన్నారు.

రూపాయి విలువ తగ్గింపుకు పునర్వ్యవస్థీకరణ కొని అనివార్యంగా ధరలు పెరగటమేకా నిరోధించడంసేంగా వాడకం పరుగులకు, ఉత్పత్తి పరుగులకు, పోరు లందరికీ ప్రధాని విజ్ఞప్తి చేశారు. రూపాయి విలువ తగ్గింపు వల్ల చేకూరిన ఫలితాలు నష్టాలు కాకుండా ధరల స్థాయిని అరికట్టే తీరాలని, తద్వారా సులభంగా దానికి తోడ్పడేవిధంగా ఎగుమతి చర్యలు తీసుకోవాలని ప్రధాని అన్నారు. ఆమె ఇంకా ఇలా అన్నారు :—

దిగుమతితో ప్రమేయం లేని వస్తువుల ధరలు పెరగటం ఏమాత్రం సమర్థనీయం కాదు. నిత్యావసర వస్తువుల చట్టం క్రింద సంఘ వ్యతిరేక కార్యకలాపాల విషయంపై కఠిన చర్యలు గైకొనటం జరుగుతుంది. అవసరమైతే కానిచో ద్వారా అవసరమైన అధికారాలను చేపట్టడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదు. తమ ఉత్పత్తుల ధరలు పెరగకూడదని బాధ్యతాయుతులైన పలువురు ప్రముఖ పారిశ్రామిక ఉత్పత్తిదారులు హామీ ఇచ్చారు. ఆహార, వనస్పతి నూనెలు, కిరోసిన్‌వంటి నిత్యావసర వస్తువుల సరఫరా నిరాటంకంగా జరిగేందుకు ప్రభుత్వం తగు కట్టుదిట్టాలు చేస్తున్నది. వినియోగదారుల స్టోర్సులు, చౌక ధర దుకాణాలను పెంపొందించటం జరుగుతున్నది.

రూపాయి విలువ తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించటానికి గల కారణాలను వివరిస్తూ ప్రధాని ఇలా అన్నారు : భారత, అంతర్జాతీయ ధరలలోని వ్యత్యాసంవంటివి అధిక మవుతుం డటంముఖ్య కారణంఎగుమతులు, దిగుమతులకు ప్రత్యామ్నాయమైన స్వదేశీ ఉత్పత్తుల లాభాన్ని పెంపొందించుట, తద్వారా ప్రధాన మైన ఈ రెండు రంగాలలో పెట్టుబడుల అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించట మనేదే రూపాయి విలువ తగ్గింపులోని ప్రధానాంశం. దీనివల్ల భారత పరిశోధన లకు, సాంకేతిక పరిజ్ఞానానికి దోహదం చేకూరుతుంది.

ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు

రూపాయి విలువ తగ్గింపు అనేది ఒక నిర్ణయం అదే ధ్యేయంకాదు. కష్టించి, పిల్చి రాయంగా, క్రమపద్ధతిగా యుతంగా మన కొత్త కృషిని ప్రారంభించాలి. కొత్త అవకాశాలను వినియోగించుకోవటం ద్వారా స్వయం సమృద్ధి సాధన ఫలప్రదం చేసుకోవాలి. 2 వేల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి పెట్టేవి ప్రభుత్వ రంగాన్ని సమర్థవంతంగా నిర్వహించటం అవసరం. లోటు దారి (ద్రవ్యవిధానాన్ని నిదానపటం వ్యయ కర్తనం అవసరం. ఆర్థిక, ద్రవ్య విషయాలలో రాష్ట్రాలు పాటించ వలసిన క్రమ శిక్షణను గురించి త్వరలో ముఖ్య మంత్రులతో చర్చించటం జరుగుతుంది. ఉత్పత్తి పెంపుదల ఉత్పత్తి ఖర్చుల తగ్గింపుకై సమిష్టి కృషి జరిపే విషయంపై కార్మిక, యజమానులతో కూడా సంప్రతించటం జరుగుతుంది.

పరిశ్రమల మూసివేత, నిరుద్యోగి తొలగింపు ప్రమాదాన్ని నివారించేందుకై పరిష్కార పద్ధతుల కొరత నివారణకు అల్పకాల చర్యలను ప్రారంభించటం జరుగుతున్నదని ప్రధాని చెప్పారు.

రూపాయి విలువ తగ్గించటం ప్రభుత్వం నిర్ణయించటానికి గల కారణాలను వివరిస్తూ ప్రధాని ఇలా అన్నారు : భారత, అంతర్జాతీయ ధరలలోని వ్యత్యాసంవంటివి అధిక మవుతుం డటంముఖ్య కారణంఎగుమతులు, దిగుమతులకు ప్రత్యామ్నాయమైన స్వదేశీ ఉత్పత్తుల లాభాన్ని పెంపొందించుట, తద్వారా ప్రధాన మైన ఈ రెండు రంగాలలో పెట్టుబడుల అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించట మనేదే రూపాయి విలువ తగ్గింపులోని ప్రధానాంశం. దీనివల్ల భారత పరిశోధన లకు, సాంకేతిక పరిజ్ఞానానికి దోహదం చేకూరుతుంది.

ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు

రూపాయి విలువ తగ్గింపు అనేది ఒక నిర్ణయం అదే ధ్యేయంకాదు. కష్టించి, పిల్చి రాయంగా, క్రమపద్ధతిగా యుతంగా మన కొత్త కృషిని ప్రారంభించాలి. కొత్త అవకాశాలను వినియోగించుకోవటం ద్వారా స్వయం సమృద్ధి సాధన ఫలప్రదం చేసుకోవాలి. 2 వేల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి పెట్టేవి ప్రభుత్వ రంగాన్ని సమర్థవంతంగా నిర్వహించటం అవసరం. లోటు దారి (ద్రవ్యవిధానాన్ని నిదానపటం వ్యయ కర్తనం అవసరం. ఆర్థిక, ద్రవ్య విషయాలలో రాష్ట్రాలు పాటించ వలసిన క్రమ శిక్షణను గురించి త్వరలో ముఖ్య మంత్రులతో చర్చించటం జరుగుతుంది. ఉత్పత్తి పెంపుదల ఉత్పత్తి ఖర్చుల తగ్గింపుకై సమిష్టి కృషి జరిపే విషయంపై కార్మిక, యజమానులతో కూడా సంప్రతించటం జరుగుతుంది.

పరిశ్రమల మూసివేత, నిరుద్యోగి తొలగింపు ప్రమాదాన్ని నివారించేందుకై పరిష్కార పద్ధతుల కొరత నివారణకు అల్పకాల చర్యలను ప్రారంభించటం జరుగుతున్నదని ప్రధాని చెప్పారు.

పంజాబ్ పరిపాలన సంఘం నివేదికపై ప్రభుత్వం నిర్ణయాన్ని గురించి ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ పంజాబీ భాష ప్రాంతం ప్రజల కోరికమేరా ప్రజలు స్థిరపడి రాష్ట్ర విభజన సాధ్యం జరిగేందుకు కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పంజాబ్ ప్రజల రక్షణ, అభివృద్ధి రంగాలు కేంద్రీకరణలోనూ అగ్రగామి లుగా వుద్భవిస్తారని, ఈ రెండు కొత్త రాష్ట్రాలు మరింత పురోగతికి అవసరమైన మార్గమని శ్రీ ఇందిరా తమకున్న నమ్మకాన్ని వెలిబుచ్చారు.

నాలుగవ ప్రణాళికకు ఇతోధిక విదేశ సహాయం

విదేశీ సహాయం, వాణిజ్య ప్రణాళికను గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ స్వయంపోషకత్వంపై అభివృద్ధి సాధించే దిశకు తీసుకు వెళ్లే విధంగా ఆర్థిక వ్యవస్థను పురోగమింప చేయడానికి భారత్ ఎప్పుడు సమర్థుడే కోరుతున్నదని ఈ లక్ష్యాన్ని భారత్ సాధించి గలదని అన్నారు.

వాణిజ్య ప్రణాళికలో లక్ష్యసాధనవృష్టిలో దేశం ముందుకు పురోగమించాలని, పాలనని శక్తివంతగా ప్రణాళికను రూపొందించి, సత్వరంగా, మరింత సమర్థంగా అమలు జరపాలని ఆమె అన్నారు.

ఆదివాసులూ, హరిజనులు, భూమిలేని పేదవర్గాల పట్ల మాతర శ్రద్ధ వహించవలసి వుందని, ఆత్యధిక ప్రాధాన్యమైన కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో దేశం జాగ ముందంజ వేయాలని ఆమె అన్నారు.

ఇండోనేసియాకు 3 కోట్ల డాలర్లు పాక్ బహుకరణ

జకర్తాచర్చల్లో భుట్టో వాగ్దానం

జకార్తా, జూన్ 12—అభివృద్ధి పథంలో దేశాభివృద్ధికై ఇండోనేసియాకు మూడు కోట్ల డాలర్ల మేర ఆర్థిక సహాయం పాకిస్థాన్ యివ్వనున్నట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికార్ అలీ భుట్టో వెల్లడించారు.

పాక్ విదేశాంగ మంత్రి భుట్టో ఇండోనేసియా విద్యుదుత్పత్తి పథకంపై చర్చించేందుకు ఈ మొదలు ప్రతిపాదన పెట్టినట్లు తెలుపుతూ ఈ ప్రకటన చేశారు. ఈ మొదలు ప్రతిపాదన పైన, ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెంపుదల గురించి చర్చ సాగిన తరువాత ఇరువురు నేతలు ఒకరికొకరు ఇచ్చుకున్నారని ఈ ప్రకటన పేర్కొన్నది.

అతివాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశం ప్రారంభం

కోచిన్, జూన్ 12—అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశాలు శ్రీ పి. టి. రణదివే అధ్యక్షతన నేడిక్కడ ప్రారంభమైనవి. ఈ సమావేశాలు పదిరోజుల పాటు జరుగుతాయి.

నేడే సమావేశాలు ప్రారంభం కావటం పార్టీ పతాకం జెండా ఎగురవేసి శ్రీ రణదివే ఉపన్యసించారు. ఈ సమావేశాలు పదిరోజుల పాటు జరుగుతాయి.

బెరుబారి సరిహద్దు సర్వేకు ఆటంకం

గ్రామస్థుల అభ్యంతరం ఫలితం

కలకత్తా, జూన్ 12 : పశ్చిమ గ్రామానికి చెందిన పౌరు దళాలు చేసిన అభ్యంతరం ఫలితంగా బెరుబారి ప్రాంతంలో భారత్, పాక్ అధికారులు జరుపుతున్న సరిహద్దు సర్వే నిలిచిపోయింది.

ఈ సర్వేపని తమ పొలంలోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంటుందని, నష్టపరిహారం ఇవ్వకుండా భూమిని స్వాధీనం చేసుకుంటారని పౌరులు ఆందోళన చెందుతున్నారని అధికారులు పేర్కొన్నారు.

పార్టీ కేంద్ర కమిటీ సమావేశం ఎజెండాలో తీసుకున్నదాన్ని శ్రీ అనిల్ ముఖర్జీ పేర్కొన్నారు :—రూపాయి విలువ తగ్గింపు—దాని పరిణామాలు, పార్టీ నిర్మాణ, అధికార సమస్యలు, ఆహార సమస్యలు, పార్టీ కలిసిపోర్టీ వ్యాపారి, కార్మిక, కర్షక కార్యక్రమాలు.

నేటి సమావేశానికి 37 మంది సభ్యులు హాజరైనారు. శ్రీయుతులు పరుచూరి, అజయ్ ఘోష్, జి. వి. సుబ్బారావు, భూపేష్‌నేగింగ్ మొదలైన సంఘం తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలను వ్యతిరేకంగా చలరేగిన ప్రజా ఉద్యమాలకు బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో అణచివేయటం లో ప్రభుత్వ నిర్బంధ విధానాలను ఖండిస్తూ ఇంకా తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

ఎ. ఇ. టి. యు. సి. శ్రమ పార్టీ సైతం నిర్వహించిన పోరాటాలను గురించి ప్రస్తావించగా, ఎ. ఐ. టి. యు. సి. ప్రస్తుత పాయకత్వాన్ని నిశితంగా విమర్శించినా, తీవ్ర పాయి ప్రకటించిన శ్రీ బసవ పున్నయ్య సమాధానమిచ్చారు. (వ్య. వి)

కేంద్రమంత్రివర్గం రాజీనామా చేయాలి

రూపాయి మారకం విలువ తగ్గింపు పట్ల విమర్శిస్తూ కమ్యూనిస్టుపార్టీ సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12—కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి నేటి సమావేశంలో రూపాయి విలువ తగ్గింపును తీవ్రంగా విమర్శిస్తూ ఈ సమస్యపై కేంద్రమంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సామ్రాజ్యవాదుల పత్రికల జాతి వ్యతిరేకంగా ఇటీవల లొంగిపోయినందువల్ల రూపాయి విలువ తగ్గించాలని ఈ తీర్మానం పేర్కొన్నది.

భారత ప్రణాళిక, స్వతంత్ర ఆర్థిక ప్రగతి భవిష్యత్తు, ఇప్పుడు అత్యంత క్లిష్టస్థితిలో పడినదని ఈ తీర్మానం వివరించింది.

ఇటీవల బొంబాయిలో జరిగిన ఎ. ఐ. టి. యు. సి. సమావేశంలో శ్రీ ఎస్. ఎ. డాంగే సమర్పించిన నివేదికను ఆమోదించింది.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బిట్టోస్‌తో సహా కొందరు అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొనడం నేటి సమావేశం ప్రత్యేకత.

మధ్యాహ్నం సమావేశంలో ఎన్నికల వ్యూహాలకు ఆంధ్రమంత్రి శ్రీ రాజశేఖరరెడ్డి, కేరళ మంత్రి శ్రీ ఉన్నిరాజా, పశ్చిమ బెంగాల్‌నుంచి శ్రీ విశ్వనాథ్ ముఖర్జీ సమర్పించిన నివేదికలను పరిశీలించారు.

హిరేన్ ముఖర్జీ ప్రకటన

హైదరాబాద్, జూన్ 12—రూపాయి మారకం విలువ తగ్గింపు సమస్యపై రానున్న లోక్‌సభ సమావేశాలలో శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మితవాద వర్గం) తలపెట్టినట్టు కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ ముఖర్జీ పత్రికల వారితో మాట్లాడుతూ, ఈ విషయంపై తమ పార్టీ యితర ప్రతిపక్షాలతో సంప్రదించగలదని తెలిపారు.

—:o:—

"ఎగుమతులను పెంపొందించండి"

పారిశ్రామిక వేత్తలకు పాటిల్ విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 12: రూపాయి మారకం విలువ తగ్గింపు వలన ఏర్పడిన కొత్త పరిస్థితిని అనగా తీసుకొని రాగల 10 సంవత్సరాలలో తమ ఎగుమతులను మూడు రెట్లు పెంచవలసిందిగా పారిశ్రామికవేత్తలను కైత్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కోరారు.

జీవన ప్రమాణం పెరుగుతున్న దేశాలలో వాణిజ్యం ప్రారంభించి మార్కెటు సంపాయించాలని భారత్ అంతర్జాతీయ క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ పారిశ్రామికవేత్తలను కోరారు.

"రూపాయి మారకం విలువ తగ్గింపు ఎందుకు ?" అనే విషయంపై ఆయన ప్రసంగిస్తూ భారత ఆర్థికస్థితి గత రెండేళ్ళుగా ఇబ్బందులలో ఉన్నదని, దీనికై ఎన్నో పరిష్కార మార్గాలు ప్రయత్నించ బడినవనీ, అవి విఫలమయ్యాయనీ అన్నారు. అందు చేతనే యీ చర్య గైకొనవలసి వచ్చింది. అరు నెలల్లో ఎన్నికలు జరుగ నున్నప్పటికీ దేశం క్షేమం కోరి ఈ నిర్ణయం తీసుకొన బడినదని అని శ్రీ పాటిల్ అన్నారు.

—:o:—

3 డుగు పాటుకు 12 మంది మృతి

వియామి, జూన్ 12—ఇక్కడకు తూర్పుగా 125 మైళ్ళ దూరంలో వున్న టిటి గ్రామంలో తుఫానుగాలి వీచడంవల్ల 12 మంది మరణించారు. వీరంతా ఒక పూరి పాకలో వుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఆ పాకలో వున్న మరి ఇద్దరు ప్రమాదంనుంచి తప్పించుకున్నారు.

చైనాలో తీవ్ర వాద వర్గం విజృంభణ

పార్టీ వర్గాలలో ఏరివేత ఉద్యమం ఫలితం

హాంకాంగ్, జూన్ 12 : చైనాలో పలువురు కమ్యూనిస్టు నాయకులకు పదోన్నతి సంభవించడం తృప్తికర విషయమైనా శాంతి చర్చలకు కాని ప్రచండ నియంత్రణ సభలో చైనా పాల్గొనటానికి కాని గల అవకాశాలు సన్నగిల్లినట్టు ఇక్కడ అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

మితవాద భావనగల కులాలు ఈ ఏరివేత కార్యక్రమానికి గురి అవుతున్నారు. అత్యంతంగా అత్యంత తీవ్ర వాదులైన యెగాన్ వర్గం చేతిలో అధికారం, పలుచుకుని పూర్తిగా కేంద్రీకృతమవుతున్నాయి. చైనాకు సమీపాన్న అణ్వస్త్రపాటుకు సమకూరే వరకు నిరాయుధీకరణ సభలో పాల్గొనరాదని ఈ తీవ్ర వాద వర్గం వారి అభిప్రాయం.

గత మాసాంతంలోనే చైనా ప్రధాని చౌఎన్‌లై కైరో పర్యటనకోసం జరిగింది. అంటే ప్రస్తుతపు పరిణామాలకు పరిణామం పూర్తిగా కేంద్రీకృతమవుతున్నాయి. చైనాకు సమీపాన్న అణ్వస్త్రపాటుకు సమకూరే వరకు నిరాయుధీకరణ సభలో పాల్గొనరాదని ఈ తీవ్ర వాద వర్గం వారి అభిప్రాయం.

ఐదుగురి ఆత్మ బలిదానం

చండీఘర్ పై ప్రభుత్వ నిర్ణయం పట్ల నిరసనగా జరపాలని హర్యానావాదుల నిర్ణయం

చండీఘర్, జూన్ 12— తమ రాష్ట్రానికి చండీఘర్ రాజధాని నగరం లేకుండా చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల నిరసనగా న్యాయిక్షిల్లో రాష్ట్ర పతి భవన్ వద్ద హర్యానా ప్రాంతానికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఆత్మ బలిదానం కావించారని హర్యానా అభివృద్ధి మండలి కార్యదర్శి నేడు నిర్ణయించింది.

ఆత్మ బలిదానానికి ముందు రాష్ట్రపతి భవన్ వద్ద 10 రోజులపాటు నిరాహార దీక్ష జరుగుతుంది. ఈ ఉద్యమాలకు తేదీలను ఏ రోజు లు సభ్యులతో కూడిన కార్యనిర్వహణ సమితి నిర్ణయిస్తుంది.

సత్యాగ్రహులు, నిరాహార దీక్షలలో, ఆత్మార్పణలో పాల్గొనే దలచినవారు జూన్ 25 లోగా తెలియజేయాలని హర్యానా ప్రాంతం ప్రజలకు నేటి సమావేశం విజ్ఞప్తి చేసింది. శ్రీ దేవీసింగ్ లాథియా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్ర నిర్ణయాన్ని విమర్శిస్తూ "జెడ లిపులతో కూడిన భాషనే కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుంటుంది." అని ఈ సమావేశం ప్రకటించింది.

"జయశ్రీ" వార్షికోత్సవం

విజయవాడ, జూన్ 12 : "జయశ్రీ" మాస పత్రిక వార్షికోత్సవం సందర్భంగా నేటి సాయంత్రం వెలిదండ్ల హనుమంత రాయ గ్రంథాలయంలో సభ జరిగింది. రాష్ట్ర అంతరంగిక శాఖామంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ ప్రసంగిస్తూ ఎంతో తక్కువ మంది మాట్లాడే భాషలు ఇతరదేశాల్లో ఎంతగానో అభివృద్ధి చెందాయనీ, మరి మూడు కోట్ల మంది మాట్లాడే తెలుగు భాష అభివృద్ధి చెందటానికి ఎంతైనా అవకాశం ఉన్నదని, ఈ దిశలో పత్రికలు ప్రముఖపాత్ర వహించ వచ్చునని అన్నారు. అభిరుచి భాషగా తెలుగు అభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు. 'జయశ్రీ' చిరకాలం వర్ధిల్లగలదని శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, బుజబుత్రం రుక్మిణీగాథశాస్త్రి, టి. పుటుంబరావు, డాక్టర్ టి. వి. ఎస్ చలపతిరావు ప్రసంగించారు.

శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి పద్యాలను శాలువలతో సత్కరించారు. శ్రీ కామరాజు (పూర్వపిఠాపురం అధిపతి) సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నందూరి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

నగరపాలక సంఘం సభ్యులకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం

హైదరాబాద్, జూన్ 12—ఆర్. టి. సి. బస్సుల నిర్వహణాన్ని అనుసరించి, జంటనగరాలలో, నగరపాలక సంఘం సభ్యులు, ఆర్. టి. సి. బస్సులో ఉచితంగా ప్రయాణం చేయడానికి 'పాస్'లు పొందుతారు.

ఇటీవల శివరాజువల్లలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల శిబిరంలో, ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు పై విధంగా ప్రకటన చేశారు.

"ఆర్థిక ప్రగతి, ధరల పరిస్థితి పరిశీలన

నిపుణుల సంఘం ఏర్పాటు ప్రతిపాదన కేంద్ర మంత్రివర్గం పరిశీలించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 12: దేశ ఆర్థికాభివృద్ధి, ధరలపరిస్థితిని పరిశీలించేందుకు అత్యవసరంగా నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించనున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఈ పరిశీలన సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఒక పార్లమెంటు సభ్యుడు ప్రధాని ఇందిరాగాంధీకి సూచించినట్లు తెలుస్తున్నది. దీనిపై పార్లమెంటు సభ్యుడు ఒక వివరణ పత్రాన్ని రూపొందించాడని, ఈ ఆర్థిక సంఘంలో ప్రముఖ ఆర్థిక వేత్తలు, సీనియర్ మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, పార్లమెంటు సభ్యులు వుండాలని సూచించారని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా రూపాయి మారకం విలువ తగ్గింపు, దాని ప్రభావాలు గురించి పర్యవేక్షించేందుకు ప్రముఖ ఆర్థిక వేత్తలతో ఒక మధ్యవర్తి ఏర్పాటుకు ప్రణాళికా సంఘం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశం త్వరలో ఏర్పాటు చేయగలదని, దీనికి అధ్యక్షులు కూడా త్వరలో నియమిస్తారని తెలుస్తున్నది. (పా.సా.)

పంజాబ్ లో రాష్ట్రపతిపాలన

శ్రీ ప్రభోద్ చంద్ర విమర్శ

చండీఘర్, జూన్ 12— పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశ పెట్టడం "కొండను చీలిన తప్పుకు" మొత్తం కాంగ్రెస్ అనుసరించ వలసి వచ్చిందని పంజాబ్ విద్యా మంత్రి శ్రీ ప్రభోద్ చంద్ర నేడిక్కడ అన్నారు.

పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశ పెట్టబడవచ్చునని వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ప్రస్తుత పరిస్థితికి బాధ్యులైన వారిని మంత్రివర్గంనుంచి తొలగించవలసిందిగా కోరడమే ఉత్తమమైన మార్గమని శ్రీ చంద్ర అన్నారు.

రాష్ట్రంలో ఉత్తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల వ్యక్తులు పార్టీలో కలరని, రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టడంవల్ల వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని కాకలను దెబ్బ తీయగలదని ఆయన అన్నారు.

"బయట్టి" పాలిటిక్స్

ఇతర పార్టీలకు ఆహ్వానం

విజయవాడ, జూన్ 12 : "బయట్టి" మాస పత్రిక వార్షికోత్సవం సందర్భంగా నేటి సాయంత్రం వెలిదండ్ల హనుమంత రాయ గ్రంథాలయంలో సభ జరిగింది. రాష్ట్ర అంతరంగిక శాఖామంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ ప్రసంగిస్తూ ఎంతో తక్కువ మంది మాట్లాడే భాషలు ఇతరదేశాల్లో ఎంతగానో అభివృద్ధి చెందాయనీ, మరి మూడు కోట్ల మంది మాట్లాడే తెలుగు భాష అభివృద్ధి చెందటానికి ఎంతైనా అవకాశం ఉన్నదని, ఈ దిశలో పత్రికలు ప్రముఖపాత్ర వహించ వచ్చునని అన్నారు. అభిరుచి భాషగా తెలుగు అభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు. 'బయట్టి' చిరకాలం వర్ధిల్లగలదని శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, బుజబుత్రం రుక్మిణీగాథశాస్త్రి, టి. పుటుంబరావు, డాక్టర్ టి. వి. ఎస్ చలపతిరావు ప్రసంగించారు.

శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి పద్యాలను శాలువలతో సత్కరించారు. శ్రీ కామరాజు (పూర్వపిఠాపురం అధిపతి) సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నందూరి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

దక్షిణ రాష్ట్రాలలో క్రామ నివారణ

కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ బాటి రెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, 12 — ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కన్వీనరు శ్రీ సి. బాటిరెడ్డి నేడొక ప్రటన ద్వారా తెలియపరిచారు దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కాంగ్రెసు అధ్యక్షులు కలసి దక్షిణ రాష్ట్రాలలో క్రామ నివారణ చర్యలు ఆలోచించుటకు ఈ నెల 19, 20 తేదీలలో సమావేశం అవుతున్నారని తెలుపుతూ ఒక నివేదిక తయారుచేసి ఈ సమావేశమునకు సమర్పించుకొనగలరని కాంగ్రెసు కార్యకర్తలు తరువాతలో 18 వ తేదీన సమావేశం కావలసిందని విజ్ఞప్తి చేశారు. ఆ ప్రటనలో పలువురు ఇలా అన్నారు: ఒకవేళ కాకపోతే ఇంకా చోట ఎప్పుడూ క్షామం ఏర్పడుతూనే వుంది. ప్రభుత్వం ఈ విషయంలో చేసిన కృషి ఏమాత్రం సమస్య మూల కారణాలను పెల్లగించలేకపోయింది. సమస్యను తాత్కాలికంగానైనా పరిష్కరించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ప్రధానమైన ఈ తిరువతి సమావేశమును ఆదుత్తరవటంలో ముందడుగు వచ్చి నందుకు అభినందనీయులు.

ఈ ముఖ్యమంత్రులు, కాంగ్రెసు అధినేతల సమావేశంలో మెట్ట ప్రాంతాలలో ముఖ్యంగా సమస్యలను ఈ క్షామ బాధను తప్పించుటకు మార్గాలను తెలుసుకోగలరని వా దృఢవిశ్వాసం.

కొన్ని దీర్ఘకాలిక ప్రణాళికలు కూడా అవసరం. భూగర్భ నీటి వనరులను ఉపయోగంలోకి తెచ్చుట, పంటలు, పశువుల భీమా పథకాలు, చెరువుల నీటి ఎనరులను సద్వినియోగంలో ఉపయోగించు కోటం, త్రాగునీరుకా నీటివారుదల ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయటం మొదలైన దీర్ఘకాలిక చర్యలు అవసరం.

అవాస్తవిక తుమ్మకోరల వంటి రకాలను, విత్తనాలను పరిశోధించి ఉత్పత్తి చేసే ఒక ప్రత్యేక వ్యవసాయిక పరిశోధన కేంద్రం స్థాపించటం అవసరమని అయన అభిప్రాయపడ్డారు.

ఇటువంటివన్నీ పరిష్కరించుటకు 18 తేదీన ఉత్సాహంగల రైతు కాంగ్రెసు కార్యకర్తలు తిరువతిలో సమావేశం అవాలి. ఈ సమావేశ స్థలం, సమయం పత్రికా ముఖంగా త్వరలో తెలియచేయటం జరుగుతుంది అని శ్రీ బాటిరెడ్డి పేర్కొన్నారు.

బక్షీక్ బాగ్‌లో లారీక్రింద పడి ఒక వ్యక్తి దుర్మరణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11—నగరంలోని ఒక రద్దీగల షాపులో జరిగిన దుర్ఘటన ఆవ్యక్తి స్నేహితులపై పెనుగుండగా, ఈ మధ్యాహ్నం, బక్షీబాగ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సమీపంలో లారీ ప్రమాదానికి గురై మృతిచెందాడు.

మృతుని వయస్సు 40 సంవత్సరాలు. తన స్నేహితుల క్వార్టర్సుకై పోతూన్నటగా ఆ వైపుగా పోతున్న లారీ కింద పడిపోయాడు. డ్రైవరు అజాగ్రత్తవలన, ప్రమాదం సంభవించినట్టు పోలీసులు తెలియచేశారు.

డ్రైవరును నిర్బంధించి అజాగ్రత్తగా లారీ నడిపిన నేరానికి కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ పోలీసు అసిస్టెంటు కమీషనరు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు : 151 మౌంట్ రోడ్డు, మద్రాసు-2
M. Co. ముత్తయ్య, చెట్టియార్ K.M. పంకజప్ప, జనరల్ మ్యానేజరు
AWF-108-3626

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
మీ వ్యక్తిగత అవసరములకు ప్రదర్శన వసతి
ఆఫీసు మరి వేళలో 'ఆయిల్' చేయవలసిన నెంబరు : 30171 Ext...3
ఆఫీసు వేళల తరువాత 30172
అద్దె రేట్లు
3 టూరిస్టు కార్లకు — మొదటి 50 పైసలు. ఒకరికొకరు ఒకరోజు వాడకమునకు క

'వార్సా' రాజ్యాలమధ్య చర్చల తీరుతెన్నులు

అనూహ్యంగా తూర్పు బెర్లిన్‌లో సోలుగు దేశాల రక్షణమంత్రుల మధ్య చర్చలు

తూర్పు బెర్లిన్, జూన్ 12 :

ఒక వైపు మాస్కోలో వార్సా ఒప్పందం యొక్క భవిష్యత్తు మీద తర్జన భర్జనలు జరుగుతున్న తరుణంలోనే అకస్మాత్తుగా ఇక్కడ రష్యా రక్షణమంత్రి, పోలెండ్, చెకోస్లోవేకియా తూర్పు జర్మనీల రక్షణ మంత్రులు నేడు సమావేశమైనారు.

ఈ రక్షణమంత్రుల సమావేశం ముందుగా ఏటువంటి ప్రకటన చేయకుండానే ఏర్పాటు జేశారు. మాస్కోలోనికేంద్రమంత్రుల సమావేశంలో వార్సా ఒప్పందపై భవిష్యత్తుపై చర్చ యింకుమించు స్తంభింకృతంగా ఉన్నదని భావింపబడుతున్నది. సోవియెట్ యూనియన్ యీ వార్సా ఒప్పందపు అవసరాన్ని ప్రశ్నించడం మొదలిడినదనీ, ఇదే సమయంలో తూర్పు జర్మనీ తన సైనిక శక్తిని పెంచుకొనుటకు పూనుకొనుటకు సోవియెట్ యూనియన్ అంగీకరించనందువల్ల ఈ చర్చలు ఆగిపోయినవనీ, ఇటువంటి పరిస్థితిలో ఈ సమావేశం జరగడం ఆశ్చర్యకరమైనదనీ అనుకుంటున్నారు.

కాంగ్రెసును ఓడించుటకు ఐక్యసంఘటన

కేరళ ముస్లింలీగు వ్యూహం

కాలికట్, జూన్ 12: కాంగ్రెసును ఓడించుటకు కనీస కార్యక్రమం ప్రాతిపదికపై ప్రతి పక్షాల ఐక్య సంఘటన ఏర్పడాలని అఖిల భారత ముస్లింలీగు మద్రాసులో చేసిన తీర్మానముకు లీగు కేరళరాష్ట్రమంతటి పార్టీ ప్రకటించింది.

ఈ మండలి ఒక తీర్మానంలో లీగ్ వైఖరిని సమర్థించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

అయితే ఈ తీర్మానంలో కేరళ కాంగ్రెసుతో ముస్లింలీగు రాష్ట్రంలో లోగడ పన్నికలలో కుదుర్చుకున్న ఒప్పందం గురించి ఏమీ పేర్కొనటం జరుగ లేదు. కమ్యూనిస్టు పార్టీతో లీగ్ అంగీకారానికి వస్తే కేరళ కాంగ్రెసు లీగ్‌తో ఏ విధమైన సంబంధం పెట్టుకోదని ఆ పార్టీ నాయకులు ఖచ్చితంగా ప్రకటించారు.

అయితే లీగు అధికార ప్రతినిధి విలేఖరులతో మాట్లాడుతూ, మద్రాసు తీర్మానాన్ని అనుసరించి కేరళ కాంగ్రెసును కూడా ఐక్య సంఘటన క్రిందికి తీసికొని రావడానికి ప్రయత్నించగలమని అన్నారు. కేరళ కాంగ్రెసు వారులు ఒప్పుకొనని పక్షంలో వారితో ముస్లింలీగు కనీసం పరస్పరం పోటీకి నిలబడకుండా ఉండే ఒప్పందంవరకు కుదుర్చుకొనుటకయినా ప్రయత్నించగలదని ఆయన చెప్పారు.

కేరళ ముస్లింలీగు అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అబ్దుర్‌రహమాన్ బఫాకీ తంగల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

గాంగ్‌టాక్‌లో కుంభవృష్టి

జలవిద్యుత్ ప్రాజెక్టుకు నష్టం

గాంగ్‌టాక్, బజార్, జూన్ 12 : ఈశాన్య ప్రాంతాలతో సంబంధాలు విచ్ఛిన్నమయ్యి గాంగ్‌టాక్ పట్టణం నేడు మూడవ రోజు కూడా అలాగే సంబంధాలు తెగిపోయినస్థితిలోనే వున్నది.

మామూలుగా రాజకీయులు, ఉమ్మడి కేసుల్లు పునరుద్ధరించుటకు కనీసం లుంక్ వారం పట్టగలదనీ, అయినా ఇంతా చర్చలు పిమ్మట పరిస్థితి అధ్వాన్నం కాకుండా వుంటేనే సాధ్యం అనీ ఇంజినీరులు చెప్పుతున్నారు.

గాంగ్‌టాక్—సిలిగురి ముఖ్యరోడ్డు మార్గంపై కనీసం 5 పెద్ద గండ్లు పడినట్లు తెలుస్తున్నది.

సిక్కిం పత్రికాభాగం భారీవర్షాల ఫలితంగా పూర్తిగా ఇతర ప్రాంతాలతో సంబంధం లేకుండా పోయినట్లయింది. రెండు పెద్ద వంతెనలు కొట్టుకొనిపోయినై. పెద్ద పెద్ద గండ్లు అనేకం ఏర్పడినవి.

ఇంకా వర్షాలు బాగా కురుస్తూనేవున్నాయి. గత 25 సంవత్సరాలలో యిటువంటి పరిస్థితి ఎప్పుడూ ఏర్పడలేదని తెలుస్తోంది.

కమ్యూనికేషనులకు అవరోధం ఏర్పడ్డంతో నిత్యావసర వస్తువుల ధరలు ఉన్మత్తంగా పెరిగిపోయినై. మధ్యతరగతివారికి, పేదప్రజలకి దీనితో భారం ఎక్కువయింది.

గాంగ్‌టాక్‌లో ఇప్పుడు వస్తువులు దొరకటంలేదు. నేడు సిక్కిం దర్బారు కీలకనాయులు రేషను అమలు చేసింది.

సిక్కిం వ్యాపారస్థుల సంఘం నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో వుంచవలసిందిగా సర్కారుకు విజ్ఞప్తి చేసింది.

గాంగ్‌టాక్‌లో మూడు రోజులనుంచీ నీటికి, విద్యుచ్ఛక్తికి తీవ్రంగా కొరత ఏర్పడింది.

సిక్కింలోని ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టు అనుకట్ట కొట్టుకొనిపోయిన ఫలితంగా ఏమీ చేయటంలేదు. పోనీ డీసిల్ విద్యుచ్ఛక్తి కర్మాగారాలున్నవా డీసిల్ ఆయిలు కొరతవలన అవి రోజుకు నాలుగు గంటలకంటే పనిచేయటం లేదు. దీనితో సిక్కిం, భారత ప్రభుత్వ ముద్రణాలయాలు దాదాపు పూర్తిగా మూతపడిపోయినవి. సినిమాహాలులు కూడా మూసివేయబడినవి.

కొన్నిప్రాంతాలలో పంటకు వచ్చిన చేలు బాగా దెబ్బతిన్నవని కూడా సిక్కిం దర్బారు ద్వారా తెలిసింది.

———:o:———

బ్రిటిషు డిప్యూటి హైకమీషనరు

మద్రాసులో బ్రిటిషు డిప్యూటి హైకమీషనరుశ్రీ సి.బి. హీత్‌కోట్—స్మిత్, మద్రాసునుంచి 15 వ తేదీన విమానంలో వస్తారు. 18 వ తేదీ మధ్యాహ్నం బయలు దేరి వెడతారు. ఇక్కడవారు గ్రీన్‌లాండ్స్ అతిథి భవనంలో బస చేస్తారు.

ఈ సెలాఖరునో లేక జులై మొదటివారంలోనో సంజాయిషీ పంపుతామని ఖుర్షూ వెల్లడి

విజయవాడ, జూన్ 12: విజయవాడ పురపాలకసంఘాన్ని ఎందుకు రద్దుచేయకూడదో ఒక నెలరోజులలోపుగా సంజాయిషీ చెప్పవలసిందిగా ప్రభుత్వం పురపాలకసంఘానికి యిచ్చినట్లు నోటీసు జారీచేసింది.

నిన్న సాయంత్రం వచ్చిన నోటీసును యీ సాయంత్రం పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుర్షూద్ పత్రికలకు విడుదల చేశారు. ఈనెల ఆఖరునో, లేక జులై మొదటి వారంలోనో పురపాలకసంఘం సమావేశం ఏర్పాటుచేసి యీ నోటీసును చర్చించి, తగు సమాధానం పంపగలమని శ్రీ ఖుర్షూద్ ప్రకటించారు.

అసలు ఈ నోటీసు కొన్ని వారాలముందే వస్తుందని భావించబడింది. అయితే న్యాయశాఖవారి పరిశీలనలో వుండటంవల్ల కొంత కాలయాపన జరిగింది.

విజయవాడ పురపాలక సంఘాన్ని రద్దు చేయాలనే ఆలోచన ప్రభుత్వర్పక్షంలో చాలా కాలంగా వుంది. అధికారులు దర్యాప్తు జరిపారు. రద్దు నోటీసుకు లంగా సిద్ధంచేసి పెట్టారు. అయితే రాజకీయ కారణాలవల్ల యింతకాలం ఆపివుంచారని అభిజ్ఞులు అంటున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు రాజకీయ అంతర్వర్గ కలహాల ప్రభావం విజయవాడ పురపాలక సంఘంమీద చాలాకాలంనుండి దీర్ఘంగా ముద్రవేసివుంది. ప్రస్తుతం మున్సిపల్ కాంగ్రెసుపార్టీలో అధికసంఖ్యాకులు శ్రీ సంజీవరెడ్డి సేవాదళ ప్రముఖులు. ఇటీవలనే యీ సేవాదళంపేరు మార్చివేయడం జరిగింది.

మున్సిపల్ కాంగ్రెసుపార్టీలో వీరికి వ్యతిరేకంగావున్న 6 గురు సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి పాటకులకు తెలిసిన విషయమే.

శ్రీయుతులు సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి అనుకూలంగా వున్నంతకాలం యీ నోటీసు యివ్వటం జరగలేదు. కాని యిప్పుడు వారిద్దరికి అభిప్రాయభేదాలు ఎచ్చిన కారణంగా యీ నోటీసు బయటపడిందని రాజకీయ వర్గాలవారు చెప్తున్నారు.

ఈ విషయమై పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, శ్రీ ఖుర్షూద్ "ఇప్పుడున్న పరస్పరం వ్యతిరేకించుకుంటున్న సిటికాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, శాసనసభ్యులు డా. టి. వి. ఎస్. చలపతిరావు ఏకమై ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చిన ఫలితంగానే యీ రద్దు నోటీసు జారీ అయింది" అని ఆరోపించారు.

విజయవాడ పురపాలక సంఘంరద్దుకుప్రభుత్వంనోటీసు

బెడిసికొట్టిన హఠయోగం

బొంబాయి, జూన్ 13 : నీటిపై నడవనున్నవని ప్రకటించిన 76 సంవత్సరాల "హఠయోగి" శ్రీ ఎల్. ఎన్. రావు నిన్న సాయంత్రం ఇక్కడ మలాడ్‌లో ప్రత్యేకంగా నిర్మించబడిన టక్కుటాంకులో నీళ్ళపై నడువబోయి లోపలికి పడిపోయారు.

హఠయోగి మొదటి అడుగు వేసిన వెంటనే నీళ్ళలోనికి పడిపోయారు.

కొలది నిముషాల తర్వాత ఆయన బయటకు వచ్చి అక్కడ గుమికూడిన 2000 మంది ప్రేక్షకులను ఉద్దేశించి మైక్రోఫోన్ మాట్లాడుతూ ఇలా అన్నారు : "మొన్న నాకు పంటి బాగోలేదు. నిన్న కాలుజారి కిందపడిపోయాను. ఏదో జరిగి వుంటుంది. ప్రేమల నిండా గాలి పీల్చుకోలేకపోయాను. అందు చేతనే బెలూన్‌లా తేలలేకపోయాను. ఏమి చేయాలో తెలియడంలేదు."

అంతకుముందు "హఠయోగి" అనేకమైన విద్యలను ప్రదర్శించారు. మహారాష్ట్ర శాసనసభ్యుడు అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. పేజు, శాసనసభ సభాపతి శ్రీ టి. ఎస్. భర్టే, భారతదేశానికి, విదేశాలకు చెందిన టెలివిజన్, మూవీ కెమెరా యూనిట్ దళాలవారు ఈ విద్యలను తిలకించారు.

గాజు పుక్కిలను కొరికి వాటిని ఆయన నమిలి మ్రింగివేశారు. ఆ తర్వాత పేకలను పడుచూరు. పత్రజని అమ్మాన్ని కూడా తాగారు. పంటలలోనుంచి నడిచారు.

నీటిపై టక్కుటాంకుపైకి ఎక్కి టాంకు అంచున నిటారుగా నిలబడి కుడిపాదాన్ని ముందుకు కదలించారు. వందలాది ఫ్లాష్ బల్బులు ఒక్కసారిగా వెలిగాయి. కెమెరాలు క్లిక్ మన్నాయి. ముందుకు అడుగువేసిన యోగి నాలుగు అడుగులంతేలుగల నీళ్ళటాంకులోనికి పడిపోయారు.

———:o:———

డాక్టర్ నాగేంద్రకు హైద్రాబాద్‌లో సన్మానం

హైదరాబాద్, జూన్ 13 : 1965—66 సంవత్సరానికి ఉత్తమ హిందీ (గంధాన్ని (రససిద్ధాంత) వ్రాసినందుకుగాను సాహిత్యఅకాడమీ బహుమతినిపొందిన ఢిల్లీ విశ్వవిద్యాలయం హిందీ శాఖాధిపతి డాక్టర్ నాగేంద్రను నిన్న ఇక్కడ హైదరాబాద్ హిందీ అకాడమీవారు సన్మానించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.ఎస్. గుప్తా ఈ సందర్భంలో రస సిద్ధాంతం తెలుగు అనువాదాన్ని ఆవిష్కరించారు.

శాసనసభ ఉపసభాపతి శ్రీ వాసుదేవ నాయుడు అధ్యక్షత వహించారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11: సెటిల్మెంటు డిపార్టుమెంటు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. రాఘవన్‌ను శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగాను, జిల్లా మేజిస్ట్రేటుగాను, నియమించారు.

సెలవు అనంతరం, శ్రీ రామ్‌భూపాల్‌ను సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్‌గా నియమించారు. శ్రీ సయ్యద్ ఎస్. హెచ్. రజ్వీని అర్థికసలహాదారుగా నియమించారు. శ్రీ జి. వి. గోపాలరావును ఆడిట్ అభ్యంతరాల స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ జి. సుందరమ్ ఆసిస్టెంటు సెక్రటరీగా నియమితులయారు.

శ్రీ షేక్‌సాదిక్‌హుస్సేన్‌ను పశ్చిమ గోదావరి జిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ ఎస్. జనార్దనరావును నిజామాబాద్ జిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు. శ్రీ కె. విశ్వపతి శాస్త్రిని పశ్చిమ గోదావరి జిల్లాలో మూడవతరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ టి. రామచంద్రయ్యను పొన్నూరు డివిజనుకు చెందిన జిల్లా ఫారెస్టు ఆఫీసరుగా నియమించారు. శ్రీ మహమ్మద్ మునీరుద్దీన్‌ను డిప్యూటీ కలెక్టరుగా తిరిగి ప్రమోటు చేసి నాగార్జునసాగర్ ప్రాజెక్టులో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (లాండ్ ఎక్విజిషన్ ఆయకట్టు రోడ్లు) గా నియమించారు.

డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. వి. చలపతిని నెల్లూరునుంచి రప్పించి నెల్లూరు కలెక్టరుకు సెలెక్షను గ్రేడు సబ్రిజిస్ట్రార్ ఆసిస్టెంటుగా నియమించారు.

శ్రీ షేక్‌నాదర్‌సాహెబ్‌ను చిత్తూరు జిల్లా కలెక్టరు సెలెక్షను గ్రేడు పి. ఎ. గా నియమించారు.

అత్యవసరపరిస్థితి రద్దుచేయాలి

మితవాద కమ్యూనిస్టుపార్టీ సూచన

హైదరాబాదు, జూన్ 12 : అత్యవసర పరిస్థితిని ఉపసంహరించి, దేశరక్షణ నిబంధనలను రద్దు చేయాలన్న తన సూచనను భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాద పక్షం) పునరుద్ఘాటించింది.

ధరలు పెంచిజనాన్ని దోచుకునేందుకు వచ్చిన అవకాశాన్ని అల్లాటివియోగించుకుంటున్న నిజమైన సమాజవ్యతిరేకశక్తులకు—గుత్తవ్యాపారస్తులు, అక్రమ లాభార్జనపరులు, అక్రమ నిల్వలు చేసేవారు— దేశరక్షణ నిబంధనల బెదురు కలగించటంలేదని, ప్రస్తుతం ఇక్కడ సమావేశమవుతున్న పార్టీ జాతీయ మండలి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

మూడున్నర సంవత్సరాల క్రితం దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పటినుంచి, ఈ ఆదేశాలను అధికారులను "ప్రజాస్వామిక ఉద్యమా"లను అణచివేయడానికే ప్రభుత్వం వినియోగించుకున్నదని కూడా తీర్మానం ఆరోపించింది.

అత్యవసర పరిస్థితిని, దేశరక్షణ నిబంధనలను తొలగించాలని, ప్రజాసంఘాలు, ప్రముఖ న్యాయశాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, ప్రజానాయకులు సూచించారని, అయినప్పటికీ ప్రభుత్వం అత్యవసరపరిస్థితిని తొలగించడానికి నిరాకరించినా పెక్కుమంది రాజకీయ ఖైదీలను విడుదలచేసి, దేశ రక్షణ నిబంధనల వినియోగాన్ని పరిమితం చేయక తప్పిందిరాదనీ తీర్మానం పేర్కొంది.

దేశ రక్షణ నిబంధనలలోని కొన్ని "దుష్ట మైన అంశాలకు" రాష్ట్రంగా చట్టరూపం ఇచ్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నట్లు తీర్మానం పేర్కొన్నది. అత్యవసర పరిస్థితి, దేశరక్షణ నిబంధనలు తక్షణం ఉపసంహరించి, ఎంత నిర్బంధంలో ఉన్నవారిని విడుదల చేయాలనీ, ప్రభుత్వ పుస్తకాలను పునరుద్ధరించాలని సూచించింది.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి

షేక్ అబ్దుల్లా విడుదల

మాస్టర్ తారాసింగ్ సూచన

జలంధర్, జూన్ 12: షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని ఆకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు వాదించారు.

ప్రభుత్వం ఆయనలో విశ్వాసం పుంచిన కాశ్మీర్ సమస్యపరిష్కారానికి అవసర సహాయకారిగా కాగలిగే అవకాశంవుందని మాస్టర్‌తారాసింగ్ చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతూ మాస్టర్ తారాసింగ్ యిప్పుడు పాకిస్థాన్‌తో భాగత ప్రభుత్వం కాశ్మీర్ విషయమై చర్చలు జరపటం తమకు అంగీకారం కాదని అన్నారు. సిక్కులు స్వయం నిర్ణయాధికార విషయం ప్రస్తావించి, దానిగురించి ఆందోళన జరుపవలసిన సమయం రావస్తుని ఆయన పేర్కొన్నారు.

———:o:———

ముస్సూరీ, జూన్ 13: ఆగ్రా విశ్వవిద్యాలయంలో హోమ్‌సైన్సు బోధన నిస్తాను నెలకొల్పే విషయం విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం సూత్రప్రాయంగా ఆమోదించింది. ఈ సంస్థలో గ్రాడ్యుయేటు, పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు ఏర్పాటు చేయుటకు సంకల్పించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandh Nagar Vijayawada-3. Editor S. Sambhu Prasad Phone: Vijayawada 2667 & 2660.